


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


రాజకీయ నాటకాలు వద్దు: కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 196 | బుధవారం 22- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


పట్టణంలోని ఎస్బిఐ కాలనీ లో శ్రీను(పేరు మార్చినాము) అనే ఒక వ్యాపారస్తుడు తాను నిర్మించుకున్న వాణిజ్య భవనానికి ఈ మున్సిపల్ రెవెన్యూ అధికారి అసెస్మెంట్ చేసి భారీ మొత్తంలో ఆస్తిపన్ను చెల్లించాలని నోటీసు రూపంలో తెలియపరచడంతో ఆ వ్యాపారస్తుడు ఒక్కసారిగా ఆఒక్కయ్యారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంత పన్ను చెల్లించాలో అంత మాత్రమే చెల్లిస్తానని, ఒకవైపు చెపుతూ నేను కూడా టిడిపి పార్టీకి చెందిన నాయకుడేనని చెప్పినప్పటికీ కూడా ముక్కు పిండి భారీ మొత్తం లో వసూలు చేసినట్టు సమాచారం. పట్టణంలోని ఫరూక్ నగర్ లో ఖాళీగా ఉన్న మూడు సెంట్ల స్థలానికి వి ఎల్ టీ ( వీకెండ్ ల్యాండ్ టాక్స్) రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్ను కంటే మూడు రెట్లు(27,000/-) అధికంగా వసూలు చేసినట్టు వినికిడి.

పట్టణంలోని సంజీవనగర్ సమీపంలో పెద్ద పెద్ద దుకాణాలకు వ్యాపారులు చెల్లించవలసిన ట్రేడ్ లైసెన్స్ రూపంలో భారీగా వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..

## మున్సిపల్ రెవిన్యూ శాఖలో

# యథేచ్ఛ గా అవినీతి

-- మితి మీరి పోతున్న ఓ రెవిన్యూ అధికారి అవినీతి బాగోతం..

-- పైసలు ఇస్తనే ఫైల్ ముందుకు..

-- నాడు విఎల్టీ అప్రూవల్ కు రూ 3000/- నుంచి రూ. 4000.

-- నేడు రూ. 20 వేల నుంచి 30 వేల వరకు వసూల్...

-- ప్రాపర్టీ ట్రాన్స్ఫర్ కు ఆ అధికారి చెప్పిన రేటే వేదం..

-- రాజకీయ అండదండలు ఫుల్... ఉన్నతాధికారుల చర్యలు నిల్..

--దీంతో రెచ్చేపోతున్న ఆ అవినీతి రెవిన్యూ అధికారి







నంద్యాల బ్యూరో, జూలై21(నంది పత్రిక)

నంద్యాల మున్సిపల్ కార్యాలయానికి వందేళ్ల చరిత్ర కలదు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలుతుందనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ మున్సిపల్ కార్యాలయానికి స్పెషల్ అధికారిగా జిల్లా ప్రథమ పౌరురాలు( జిల్లా కలెక్టర్) రాజకుమారి గనియా వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో పలుమార్లు సమావేశాలు నిర్వహించి, కార్యాలయంలో అవినీతికి తావు లేకుండా సిబ్బంది పనిచేసి రాష్ట్రంలోనే అవినీతి రహిత మున్సిపల్ కార్యాలయం గా పేరు తీసుకురావాలని పలుమార్లు హెచ్చరించారు. అయితే కార్యాలయంలో కొంత మంది సిబ్బందిలో మార్పు వచ్చినప్పటికీ మరి కొంత మంది అవినీతికి పాల్పడుతూ కార్యాలయానికి చెడ్డ పేరు తెస్తున్నట్లు కార్యాలయ సిబ్బంది కొందరు చెబుతుండడం విశేషం.




## రాహుల్ గాంధీ మాట మార్చారు

### కేంద్రమంత్రి జితేంద్ర సింగ్



నీట్‌పై చర్చ విషయంలో రాహుల్ గాంధీ మాట మార్చారని కేంద్రం ఆరోపణ

ప్రధాని నివాసం సమీపంలో కాంగ్రెస్ నిరసన..

పాల్గొన్న రాహుల్, ప్రియాంక

ధర్నా వద్దకు వెళ్లి రాహుల్‌తో మాట్లాడిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

మంత్రుల రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్..

చర్చలు విఫలమయ్యాయని ప్రకటన

నీట్-యూజీ పరీక్ష వివాదంపై పార్లమెంటులో చర్చకు సిద్ధమని చెప్పినా, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చివరి నిమిషంలో మాట మార్చారని

# ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్..

## దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు

దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం

ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ

మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం

ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో

యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది.



## ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేయండి

### కెకె కమిటీకి నివేదిక అందించిన కవిత



ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి మంగళవారం ఆమె అందజేశారు. అనంతరం ట్యాంక్ బండ సమీపంలోని అమరజ్యోతి వద్ద ఆమె మాట్లాడుతూ.. స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఈ సందర్భంగా ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆ కమిటీ చైర్మన్‌తో ఆమె పేర్కొన్నారు.

## ఆగస్టు 5న టీవీకే సర్కార్ తొలి బడ్జెట్..

### ఆర్థిక సవాళ్ల మధ్య కీలక అడుగు



తమిళనాడులో ఆగస్టు 5న టీవీకే ప్రభుత్వ తొలి పూర్తిస్థాయి బడ్జెట్

శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి మేరీ విల్సన్

ఆగస్టు 6న వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించనున్న మంత్రి వినోత్

# ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..

## రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు

అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్

ఢిల్లీలో కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తత

నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన

# హైదరాబాద్‌లో కొవిడ్ కలకలం..

నగరంలో తీవ్ర జ్వరం, దగ్గు లక్షణాలు పరీక్షలు చేయకపోవడంతో వెలుగుచూడని కేసులు

కిట్లు, నిధుల లేమితో ఆస్పత్రులు




దేశవ్యాప్తంగా కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటం, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే నలుగురు మృత్యువాత పడటంతో తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఆందోళన మొదలైంది. హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు గత నెల రోజులుగా తీవ్రమైన జలుబు, జ్వరం, దగ్గు, ఒళ్లునొప్పుల లక్షణాలతో వస్తున్న వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. అయితే, బాధితులకు కొవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయకపోవడంతో

# మున్సిపల్ రెవిన్యూ శాఖలో శభరీచ్ గా అవినీతి

**అవినీతికి కేరాఫ్ అడ్రస్ రెవెన్యూ విభాగం..**

మున్సిపల్ కార్యాలయంలో అనేక విభాగాలు ఉన్నప్పటికీ రెవిన్యూ విభాగం గుండెకాయ లాంటిది. ఎందుకనగా ఈ రెవెన్యూ విభాగం చేసే విధులు చాలా ఉన్నాయి. పట్టణ(మున్సిపల్) పరిధిలోని ఆస్తి పన్ను (ప్రాపర్టీ టాక్స్), వాణిజ్య సముదాయాల అద్దెలు, మున్సిపల్ రుసుములు సమర్ధవంతంగా వసూలు చేయడం, ఆస్తి విలువ నిర్ధారణ, ట్రేడ్ లైసెన్స్ తనిఖీలు, మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించే చర్యలు చేపట్టడం, తన పరిధిలోని బిల్ కలెక్టర్లకు మార్గం నిర్దేశాలు చేయడం తో పాటు తదితర విధులు నిర్వహించడం వీరు ముఖ్య బాధ్యత. దీన్ని బట్టి చూస్తే మున్సిపల్ కార్యాలయం మొత్తం వీరి ఆధీనంలోనే నడుస్తున్నట్లు కనిపిస్తుంది.

**పైసలిస్తేనే ఫైలు ముందుకు..** మున్సిపల్ కార్యాలయంలో ఏ చిన్న పని జరగాలన్న మున్సిపల్ కమిషనర్ కంటే ఈ రెవెన్యూ అధికారులను కలిస్తే కొన్ని గంటల్లోనే పని పూర్తవుతుందనే గుసగుసలు వినపడుతున్నాయి. ఈ రెవిన్యూ అధికారులు కూడా ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి పైసలిస్తేనే ఫైలు ముందుకు తీసుకెళ్తున్నారనే ఆరోపణలు వారి కార్యాలయంలోనే వినబడుతున్నాయి. గతంలో మున్సిపల్ పరిధిలోని ఖాళీ ప్రదేశాలకు వి ఎల్ టి అప్రూవల్ కు




రూ.3000 నుంచి 4000 వరకు వసూలు చేసేవారు. ప్రస్తుతం రూ.20,000 వేల నుంచి రూ.30,000 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తూ ఉన్నాయి. వీటితోపాటు ప్రాపర్టీ ట్రాన్స్ఫర్ కు ఈ రెవెన్యూ అధికారులు చెప్పిన రేటే వేదమనే సమాచారం.

**రాజకీయ అండదండలు ఫుల్** మున్సిపల్ కార్యాలయంలోని కొందరి అవినీతి అధికారులకు రాజకీయ నాయకుల అండదండలు పుష్పలంగా ఉండటంతోనే వారు భారీగా అవినీతికి అలవాటు పడుతున్నట్లు సమాచారం. దీంతో కొందరు ఉన్నతాధికారులకు వీరి అవినీతి బయటపడినప్పటికీ చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనాప్పటికీ ఉన్నతాధికారులు మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై ప్రత్యేక నిఘా విభాగాలను ఏర్పాటు చేసి అవినీతి చేస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకొని ఎంతో చరిత్ర ఉన్న నంద్యాల మున్సిపల్ కార్యాలయానికి మంచి పేరు వచ్చే విధంగా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**కనిపించని ఏసీబీ జాడ..**

మున్సిపల్ కార్యాలయంలో ఇంత అవినీతి జరుగుతున్న ఏసిబి అధికారుల కంటికి కనిపించకపోవడం మాత్రం గమనార్హం. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప ఏసీబీ అధికారులు ముందుకు కదిలేటట్టు లేరనే విషయం అందరికి తేలిసిందే. దీంతో అవినీతి అధికారుల పైన ఫిర్యాదు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడం, ఏసీబీ అధికారుల నిఘా లేకపోవడంతో అవినీతి చేసే అధికారులు రెచ్చిపోతున్నట్లు సమాచారం.

**అవినీతి కి అడ్డుకట్ట వేయండి.... --రంగా నాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి** నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యాలయానికి పట్టణంలోని ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తూ ఉంటారు. వారి పనులను ఆసరుగా చేసుకొని అవినీతికి అలవాటు పడిన అధికారులకు అడ్డుకట్ట వేయకపోతే కార్యాలయ ఎదురుగా ధర్నా నిర్వహిస్తాం.

# రాజకీయ నాటకాలు వద్దు: కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం

**ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం**

**పార్లమెంటులో చర్చించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపాటు**

**వరుస ఎన్నికల్లో ఓడినా కాంగ్రెస్ తీరు మారడం లేదని వ్యాఖ్య**

**బాధ్యతాయుత ప్రతిపక్షం కావాలి కానీ, నిరంతరం ఆందోళన చేసేది కాదంటూ హితవు**

కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటు సమావేశాల వేళ సభలో చర్చల్లో పాల్గొనకుండా, ప్రధానమంత్రి నివాసం వెలుపల నిరసనల పేరుతో రాజకీయ నాటకాలకు తెరలేపడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల బాధ్యత పార్లమెంటులో ప్రశ్నలు అడగటం, చర్చలు జరపడమే తప్ప, సభా కార్యకలాపాలకు విఘాతం కలిగించడం కాదని ఆయన హితవు పలికారు. సభలో చర్చకు ఆస్కారం లేకుండా పదేపదే అంతరాయం కలిగిస్తూ, వాయిదాలకు కారణమవుతున్న కాంగ్రెస్, బయటకు వచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ నాటకాలాడుతోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బాధ్యతాయుతమైన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచే కుట్ర అని ఆయన ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీ, నేడు ప్రజాస్వామ్యం విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అసోం, పుదుచ్చేరి వంటి అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను తిరస్కరించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీ ప్రజాసేవ కంటే రాజకీయ అవకాశవాదానికే పెద్దపీట వేస్తుందని, ప్రజలు ఇప్పటికే వారి నిజస్వరూపాన్ని గుర్తించారని ఆయన పేర్కొన్నారు. నిరసనలో భాగంగా కాంగ్రెస్ నేతలు ప్రతీకాత్మకంగా చేతులకు సంకెళ్లు వేసుకోవడంపై ఆయన ఎద్దేవా చేస్తూ, ఆ పార్టీ రాజకీయ ఆకాంక్షలకు భారత ప్రజలు ఎప్పుడో సంకెళ్లు వేశారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు నిజంగా వాదనలు వినిపించాలనే చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దేశానికి బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అవసరమే కానీ, నిరంతరం గందరగోళం సృష్టించే ప్రతిపక్షం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాక్రోచ్ దండు కదను తొక్కిన వేళ..

'చరిత్ర గమనాన్ని మార్చడానికి గొప్ప శక్తులు అవసరం లేదు. తమ లక్ష్యంపై మొక్కవోని విశ్వాసంతో రగిలిపోతున్న దృఢ సంకల్పం గల కొద్దిమంది వ్యక్తుల సమూహం కూడా మార్పును సాధ్యం చేయగలదు 'అని మహాత్మాగాంధీ అన్నారు. భారతదేశం ఇప్పుడు ఒక అనిర్వచనీయ మార్పు దిశగా సాగుతున్నట్లు కనపడుతోంది. నీట్ ప్రశ్నపత్రాల లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ నెల రోజులుగా నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) కార్యకర్తలు సోమవారం దేశ రాజధానిలో వర్షాకాల సమావేశాల తొలి రోజు పార్లమెంటును ముట్టడించడం ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ఒక బృహత్పరిణామం అని చెప్పక తప్పదు. నాలుగంచెల బారికేడ్లు ఏర్పాటు చేసి, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, సీఆర్పీఎఫ్, ఢిల్లీ, త్రిపుర పోలీసు బలగాలను పెద్ద ఎత్తున మోహరించినా, మెట్రో స్టేషన్లను మూసివేసినా, ఇంటర్నెట్ దిగ్బంధనం చేసినా సరే.. వేల సంఖ్యలో ఉన్న కాక్రోచ్ దండు పార్లమెంటు గేట్ల వరకు దూసుకెళ్లింది. పోలీసులు చితకబాదుతున్నా యువతీ యువకులు తెగింపు ప్రదర్శించారు. రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో గాయాలతో పడి ఉన్న యువతీ యువకులే సోమవారం నాటి దమనకాండకు ప్రత్యక్ష సాక్షులు.ఒక దశాబ్దానికి పైగా ప్రతిపక్షాలు ఎన్ని దాడులు, విమర్శలు చేసినా చలించని మోదీ ప్రభుత్వం బొద్దింకల తిరుగుబాటు ఉదంతంతో ఆత్మరక్షణలో పడ్డట్లు స్పష్టమవుతోంది. కాక్రోచ్ పార్టీ ప్రారంభించిన ఉద్యమంలో ఎంతమంది పాల్గొన్నారు అన్నది ముఖ్యం కాదని, దాని ప్రభావం ఎంత మేరకు ఉన్నది అన్నదే ముఖ్యమని బీజేపీ ఎంపీ ఒకరు చెప్పారు. 'మా నాన్న బీజేపీలో అతి ముఖ్యమైన నాయకుడు. అయితే సంభవిస్తున్న పరిణామాలు అంత ఆరోగ్యకరంగా లేవు..' అని జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న ఒక యువకుడు అన్నారు. 'రాజకీయ నాయకులు విఫలమైన చోట పిల్లలే ప్రశ్నిస్తారు..' అని ఒక విద్యార్థి అన్నారు. నిజానికి కాక్రోచ్ జనతా పార్టీ ఒక సంస్థ కాదు. దేశ వర్తమాన చరిత్రలో దిక్కుతోచని యువతీ యువకుల సమూహామది. జంతర్ మంతర్ వద్ద ధర్నాకు వచ్చినవారు కానీ, ఊరేగింపులో పాల్గొన్నవారు కానీ ఎవరో డబ్బులిచ్చి పిలిస్తే వచ్చినవారు కాదు. వారి రాక కోసం ఎవరూ బస్సులు, రైళ్లు ఏర్పాటు చేయలేదు. కేవలం సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చే వారిని ఢిల్లీకి బయలుదేరేలా చేసింది. కేవలం నీట్ ప్రశ్న పత్రాల లీక్‌కు మాత్రమే రగిలిపోతూ వారు రాలేదు. యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా నిరుద్యోగం, చాలీచాలని జీతాలు, వ్యవస్థలో లోపాలు, రాజకీయ పార్టీల కుతంత్రాలను చూసి విసిగిపోయినవారే ఆ వచ్చిన యువతీయువకులు. జంతర్ మంతర్ ధర్నా స్థలానికి వచ్చిన వారికి ఒక లక్ష్యం అంటూ ఏమీ లేదు. 1428 సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువతను లెఫ్ట్, రైట్ అనే సిద్ధాంతాల మూసలో ఇమడ్చలేము. ఎమర్జెన్సీ వారి అనుభవంలో లేదు. ఒకప్పుడు ప్రతిపక్షాలను ఏకం చేసిన లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ గురించి వారికి తెలియదు. మండల్, కమండల్ ఉద్యమాల అనుభవం సైతం వారికి లేదు. మూడు దశాబ్దాల క్రితం జరిగిన సంఘటనల జ్ఞాపకాలు వారికి లేవు. వర్తమాన సమస్యలతో సతమతమవుతూ తాము ఏమి చేయాలో తెల్చుకోలేక, భవిష్యత్తు అగమ్యగోచరమై, రకరకాల ప్రశ్నలతో వచ్చినవారు.. వారు ఏ సంప్రదాయక సూత్రాలకూ కట్టుబడి లేరు. తామే ప్రశ్నలు వేసుకుంటూ, తామే జవాబులు ఇచ్చేందుకు గడచిన నాలుగు వారాలుగా ఈ ధర్నా వేదిక వారికి ఉపయోగపడింది. ఆ నిరసన గురించి సోషల్ మీడియాలో విశేషంగా ప్రచారమయింది. మూడు వారాలకు పైగా నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై యువత ఎంత ఆందోళన చెందిందో ప్రత్యామ్నాయ మీడియా సాధనాల్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. ప్రతిపక్షాలకు విశ్వసనీయత లేదని, అందుకే తమకు ప్రత్యామ్నాయం అంటూ ఏమీ లేదని, తాము ఏమి చేసినా చెల్లుతుందని విశ్వసించిన మోదీ సర్కార్.. కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావాన్ని తక్కువ అంచనా వేసినట్లే కనిపిస్తోంది. సాగునీటి చట్టాలపై రైతులు, పౌరసత్వ సవరణ చట్టంపై ముస్లింలు సుదీర్ఘకాలం చేసిన నిరసన ప్రదర్శనలను మోదీ ప్రభుత్వం అవలీలగా ఎదుర్కోగలిగింది. తమపై జరిగిన అత్యాచారాల్ని ప్రశ్నించిన మహిళా మల్లయోధుల ఆక్రందననూ ఆలకించలేదు. దేశంలో ఏ ఉద్యమం జరిగినా దాని విశ్వసనీయతను దెబ్బతీసేందుకు రకరకాల మార్గాలను అవలంబించింది. ఆందోళనకారులను రకరకాల పేర్లతో దుయ్యబట్టింది. ఇప్పుడు పోటెత్తిన యువత ఆందోళనను శాంతిభద్రతల సమస్యగా భావించి, దాన్ని అణచివేస్తే సరిపోతుందని మోదీ సర్కార్ భావించింది. కాక్రోచ్ పార్టీ నిరసన ప్రదర్శన తారస్థాయికి చేరుకుంటున్న సమయంలో ఢిల్లీ పోలీసు కమిషనర్ సతీశ్ గోల్చాను తొలగించి ఆయన స్థానంలో ఇప్పటి వరకూ స్పెషల్ డైరెక్టర్ (ఇంటెలిజెన్స్)గా ఉన్న అనురాగ్ కుమార్‌ను నియమించారు. జమ్మూకశ్మీర్ డెస్క్ ఇన్‌చార్జిగా ఆయన.. కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను విచ్ఛిన్నం చేయడంలో కీలకపాత్ర పోషించారు. అలాంటి వ్యక్తి అదే మనస్తత్వంతో యువతీ యువకుల ఆందోళనను అణచివేసే ప్రయత్నం చేయడంలో ఆశ్చర్యం లేదు. యూపీఏ ప్రభుత్వ హయాంలో కూడా నిర్భయ అత్యాచారానికి వ్యతిరేకంగా యువతీ యువకులు వీధుల్లోకి వెల్లువెత్తారు. అయితే నాడు సోషల్ మీడియా ఇప్పుడున్నంత ప్రభావవంతంగా లేదు. సోషల్ మీడియా ఇవాళ ప్రజలకు ప్రత్యామ్నాయ మీడియాగా మారిందనడంలో సందేహం లేదు. నిజానికి మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు బీజేపీ ఐటీ సెల్ ప్రజలను సంఘటితం చేసేందుకు, ముఖ్యంగా హిందువుల భావోద్వేగాలను

రెచ్చగొట్టేందుకు రకరకాల ప్రచారాలు చేసింది. ముఖ్యంగా వాట్సాప్ యూనివర్సిటీలను అధికంగా ఉపయోగించుకుంది. ఇప్పుడు జెన్ జీ తరం చేతుల్లో ఉన్న సోషల్ మీడియా ముందు ఆ ఐటీ సెల్ ప్రచారాలు వెలవెలబోతున్నట్లు కనిపిస్తోంది. ఏ ప్రచారమైనా ప్రజల మనోభావాలకు తగ్గట్లు లేకపోతే ఎక్కువ కాలం నిలబడదని ఈ పరిణామం రుజువు చేస్తోంది. మోదీ ఏ వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చారో ఆ వాగ్దానాలు తెరమరుగుకావడం, భావోద్వేగ అంశాలే ప్రధాన అజెండాగా మారడం, నేటి తరం గమనించకపోలేదు. ఉద్యోగాలు కల్పించకపోవడం సరే, కనీసం పరీక్షల్ని సవ్యంగా నిర్వహించలేకపోవడం, నాణ్యమైన విద్యను అందించలేకపోవడం, అధికారమే పరమావధిగా అనేక కుతంత్రాలకు, అధర్మ యుద్ధాలకు పాల్పడడాన్ని వారు నిశితంగా గమనిస్తున్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాలను, ముఖ్యంగా కాంగ్రెస్‌ను నేటి తరం నెత్తికెక్కించుకుంటోందని చెప్పడానికి ఆధారాలు ఏవీ లేవు. ఒక దశాబ్దకాలంగా కాంగ్రెస్, ఇతర పార్టీలు మోదీ పట్ల ప్రజా వ్యతిరేకత రగిలించడంలో విఫలమయ్యాయన్నది సందేహాతీత వాస్తవం. అయితే ప్రతిపక్షాలు విఫలమైన చోట యువత బయలుదేరుతుందని ఎవరూ ఊహించలేదు. కాంగ్రెస్ పార్టీయే బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించి, యువత ఆకాంక్షల్ని ప్రతిఫలించి ఉంటే కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భవించి ఉండేది కాదు. మోదీని ఎదుర్కోవడంలో విఫలమైన అనేక శక్తులు ఇప్పుడు కాక్రోచ్ దండులో కనపడడం ఆసక్తికరమైన విషయం.

విచిత్రమేమంటే పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజు ప్రభుత్వం ప్రవేశపెట్టదలుచుకున్న బిల్లుల గురించి కానీ, ప్రతిపక్షాలు లేవనెత్తదలుచుకున్న సమస్యల గురించి కానీ జనం పట్టించుకోలేదు. కాక్రోచ్ జనతా పార్టీ ఇచ్చిన 'చలో సంసద్' పిలుపునకే ఎంతో ప్రాచుర్యం లభించింది. ఒక రకంగా ఈ పరిణామం ప్రభుత్వ అస్తిత్వాన్నే కాదు, ప్రతిపక్షాల అస్తిత్వాన్ని కూడా ప్రశ్నార్థకం చేసింది. కాక్రోచ్ జనతా పార్టీ ధర్నాపై ఇన్నాళ్లూ మౌనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలు యువతపై లాఠీచార్జి జరగడం గురించి గగ్గోలు పెట్టడం కానీ, ప్రధానమంత్రి నివాసం ఎదుట రాహుల్‌గాంధీ ధర్నా చేయడం కానీ కాంగ్రెస్ తన అస్తిత్వాన్ని నిరూపించుకోవడంలో భాగమే. కాక్రోచ్ జనతా పార్టీ అనుభవంతోనైనా కాంగ్రెస్ బలమైన ప్రతిపక్షంగా పునరుత్థానం చెందుతుందా లేదా అన్నదానికి కాలమే సమాధానం చెబుతుంది. మోదీకి కూడా ప్రతిపక్షం ఎంతో కొంత ఉనికిలో ఉండడమే శుభప్రదం. లేనిపక్షంలో కాక్రోచ్ జనతా పార్టీలాంటివి మరిన్ని పుట్టే అవకాశాలున్నాయి. నైతిక బాధ్యత అన్నది నేటి కాలంలో ఒక వినకూడని అపశబ్దంగా మారింది.

బడ్జెట్ లీక్ అయినందుకు మొత్తం మంత్రివర్గంతో రాజీనామా చేయించిన ఎన్టీఆర్ వంటి నేతలు కానీ, రైలు, విమాన ప్రమాదాలకు బాధ్యత వహించి రాజీనామా చేసే మంత్రులు కానీ నేడు లేరు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అస్తమానం ఎన్నికల్లో పార్టీ గెలిచేందుకు ఉపయోగించుకున్నప్పుడు ఆయన తన మంత్రి పదవీ బాధ్యతలపై ఎలా దృష్టి సారించగలరు?

# ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్..

ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలో భాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ మాట మార్చారు

కేంద్ర ప్రభుత్వం ఆరోపించింది. దీంతోప్రతిష్టంభన ఏర్పడిందని కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. ఇచ్చిన మాటకు రాహుల్ కట్టుబడలేదని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వంటి కొత్త షరతులు పెట్టడంతో చర్చలు ముందుకు సాగలేదని ఆయన విమర్శించారు.నీట్ పరీక్షలో అవకతవకలు, విద్యార్థులపై పోలీసుల చర్యలకు నిరసనగా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీలోని ప్రధాని నివాసం సమీపంలో ధర్నా చేపట్టారు. ఈ క్రమంలో ధర్నా ప్రారంభమైన గంట తర్వాత మంత్రి జితేంద్ర సింగ్ అక్కడికి చేరుకుని రాహుల్‌తో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాకు వివరణ ఇచ్చారు. నీట్ అంశంపై చర్చ జరపాలన్న కాంగ్రెస్ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించిందని, కానీ ఆ తర్వాత రాహుల్ గాంధీ మరో కొత్త డిమాండ్‌ను తెరపైకి తేవడంతో చర్చలు విఫలమయ్యాయని జితేంద్ర సింగ్ వివరించారు. మరోవైపు, ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలమయ్యాయని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. నీట్ వివాదానికి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమ పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. చర్చలు కొలిక్కి రాకపోవడంతో తమ నిరసన కొనసాగుతుందని ఆ పార్టీ నేతలు ప్రకటించారు.

# ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేయండి

ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగితే తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి చైర్మన్‌గా కె. కేశవరావును నియమించింది.

# ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది.నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి.చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు. నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.

# ఆగస్టు 5న టీవీకే సర్కార్ తొలి బడ్జెట్.. ఆర్థిక సవాళ్ల మధ్య కీలక అడుగు

తమిళనాడులో ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వం తన తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ బడ్జెట్‌ను ఆగస్టు 5న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఎన్. మేరీ విల్సన్ శాసనసభలో సమర్పించనున్నారు. ఈ విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ జె.సి.డి. ప్రభాకర్ అధికారికంగా వెల్లడించారు.ఆగస్టు 5న ఉదయం 10 గంటలకు ఆర్థిక మంత్రి మేరీ విల్సన్ వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడతారు. మరుసటి రోజు, అంటే ఆగస్టు 6న, వ్యవసాయ శాఖ మంత్రి వినోత్ ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిస్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత టీవీకే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో దీనిపై రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. గత డీఎంకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ స్థానంలో ఇది రానుంది. రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో ఈ బడ్జెట్ ప్రాధాన్యత సంతరించుకుంది. టీవీకే ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం, తమిళనాడుపై ప్రస్తుతం రూ.13.18 లక్షల కోట్ల రుణభారం ఉంది. రెవెన్యూ లోటు సుమారు రూ.90,500 కోట్లకు, ద్రవ్యలోటు రూ.1.64 లక్షల కోట్లకు చేరవచ్చని ఆ నివేదిక అంచనా వేసింది. ఈ నేపథ్యంలో, కొత్త బడ్జెట్ ద్వారా ఆదాయ-వ్యయాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడం, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా కొనసాగించడం, నూతన మార్గాల ద్వారా వనరులను సమీకరించడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తూనే, ఆర్థిక క్రమశిక్షణను పాటించడం విజయ్ ప్రభుత్వానికి సవాలుతో కూడుకున్న అంశం కానుంది.

# హైదరాబాద్‌లో కొవిడ్ కలకలం..




ఈ కేసులు బయటకు రావడం లేదు. ఫలితంగా తెలంగాణలో కరోనా కేసులు 'సున్నా' అని అధికారిక వర్గాలు చూపుతున్నాయి. ఇటీవల తార్నాకకు చెందిన ఒక మహిళ ఊపిరితిత్తులు దెబ్బతిని మరణించడం, గాంధీ ఆస్పత్రిలో ఒక కేసు నమోదవ్వడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ, ప్రజారోగ్య విభాగం నుంచి ఎలాంటి హెచ్చరికలు గానీ, పరీక్షల ఆదేశాలు గానీ జారీ కాకపోవడం గమనార్హం. నాలుగేళ్లుగా కిట్లు, మాస్కులు, శానిటైజర్ల కొనుగోలును నిలిపివేయడంతో ఆస్పత్రుల్లో తీవ్ర కొరత ఏర్పడింది. ఐసీఎంఆర్ నివేదికల ప్రకారం జూన్ నుంచి దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్నట్లు స్పష్టమవుతున్నా, రాష్ట్రంలో వ్యాధుల తీవ్రతను పర్యవేక్షించాల్సిన ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్‌పీ) నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# నీట్ పేపర్ వరుస లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగుతుంది

## చలో పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులపై మోడీ ప్రభుత్వ నిరంకుశ దాడిని దేశ ప్రజలంతా ఖండించాలి

## సోను వాంగ్ చుక్ పట్ల బిజెపి ఆర్ఎస్ఎస్ విశృంఖల విష ప్రచారం

## అంబేద్కర్ సర్కిల్‌లో నిరసనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

వరుసగా జరుగుతున్న నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)ను రద్దు చేసి పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం కడప అంబేద్కర్ సర్కిల్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్య శక్తులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ ఇంజనీర్, పర్యావరణవేత్త సోను వాంగ్చుక్ ఇరవై రోజులుగా ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీస మానవత్వం కూడా చూపకపోవడం అమానుషమన్నారు.

విద్యార్థుల "చలో పార్లమెంట్" కార్యక్రమంలో లక్షలాది మంది యువత శాంతియుతంగా పాల్గొంటే, వారిని చర్చలకు ఆహ్వానించాల్సిన ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి లాఠీలతో విచక్షణారహితంగా కొట్టించడం, విద్యార్థినులని కూడా చూడకుండా ఈడ్చిపారేయడం, గొంతులు నొక్కడం, నేలకేసి పడేయడం, పిడిగుద్దులతో, బూట్లతో, బలవంతంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్య భారతదేశంలో అత్యంత సిగ్గుచేటు ఘటన అని తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో లాఠీచార్జిలో పాల్గొన్నది పోలీసులు అనే పేరుతో ఉన్న చట్ట పరిరక్షకులా? లేక అధికార పార్టీకి సేవ చేసే రౌడీ మూకలా? ఆర్ఎస్ఎస్ కార్యకర్తలా? అనే ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యను హక్కుగా కాకుండా కార్పొరేట్ వ్యాపారంగా మార్చిన విధానాలే నేటి నీట్ కుంభకోణాలకు మూల కారణమని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలహీనపరిచి, కార్పొరేట్ విద్యాసంస్థలు, వేల కోట్ల రూపాయల కోచింగ్ సెంటర్ల వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని అన్నారు. కోచింగ్ మాఫియా, కార్పొరేట్ విద్యా వ్యాపారులు, పరీక్షల నిర్వహణలో ఉన్న అవినీతి వలయాలు కోట్ల రూపాయలు దోచుకుంటుంటే, వాటిని అరికట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించడం దారుణమన్నారు. ప్రతి సంవత్సరం నీట్ పరీక్షల పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు లక్షల రూపాయలు కోచింగ్ సెంటర్లకు చెల్లిస్తూ అప్పుల పాలవుతున్నా, పరీక్షల పారదర్శకతను కూడా ప్రభుత్వం హామీ ఇవ్వలేకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రశ్నాపత్రాలు లీక్ అవుతున్నాయి, పరీక్షల విశ్వసనీయత దెబ్బతింటోంది, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా బాధ్యత వహించకుండా పదవులకు అతుక్కుపోవడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు. దేశ భవిష్యత్తు అయిన



విద్యార్థులను లాఠీలతో అణచివేయవచ్చని మోడీ ప్రభుత్వం భావిస్తే అది పెద్ద పొరపాటు. అహంకారంతో, అంధభక్తితో నడుస్తున్న అధికారాన్ని ప్రశ్నించే జెన్-జీ యువత తిరుగుబాటు ప్రారంభానికి "చలో పార్లమెంట్" కార్యక్రమమే నాంది పలికింది. ప్రజల ఆవేదనను లాఠీలతో అణచివేయడం ఏ ప్రభుత్వానికీ శాశ్వతంగా సాధ్యం కాదు. నీట్ పరీక్షలలో జరిగిన అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలి. ఎన్‌టిఏను రద్దు చేసి పారదర్శకమైన జాతీయ పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. విద్యను కార్పొరేట్ దోపిడీ నుండి కాపాడి,

ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించే ప్రజానుకూల విద్యా విధానాన్ని అమలు చేయాలి. ఈ డిమాండ్లు నెరవేరే వరకు సిపిఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గాలి చంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేసి బాదుల్లా, జి వేణుగోపాల్, యు మద్దిలేటి, ఎన్ విజయలక్ష్మి, సుబ్రమణ్యం, ఏఐఎస్ఎఫ్ అరుణ్, తేజ, రాజేష్, మల్లికార్జున రెడ్డి, సావంత్ సుధాకర్ జి నాగేశ్వరరావు, టి మనోహర్ రెడ్డి, మునయ్య, లింగన్న, భాగ్యలక్ష్మి మల్లికార్జున, టి రామ్మోహన్ రెడ్డి, బ్రహ్మం, చంద్రగుప్త, రమణ వెంకటయ్య చంద్రశేఖర్ రెడ్డి పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు



**కడప ప్రతినిధి:నంది పత్రిక** కడప జిల్లా ప్రతిష్టాత్మక విద్యాసంస్థ శ్రీ చైతన్య (కడప-5) బ్రాంచ్ విద్యార్థులు 202526 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ప్రతిభా పురస్కారాల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి సంస్థకు కీర్తి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎస్. మహమ్మద్ ఉమర్ 600 మార్కులకు గాను 594 మార్కులు, కె. మౌనీశ్వర్ రెడ్డి 592 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. వీరికి మెరిట్ సర్టిఫికెట్లు, బంగారు పతకాలుతో పాటు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. విద్యార్థుల విజయంపై సంస్థ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులను అభినందించి వారి కృషిని ప్రశంసించారు.

# రాయలసీమ బలిజలకు ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలి: రాయల్ పీపుల్ ఫ్రెండ్



**నంద్యాల సిటీ బ్యూరో జూలై 21 ( నంది పత్రిక )** రాయలసీమ ప్రాంతంలోని బలిజ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ (ఫ్రాఫీ) కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షుడు అశ్వత్థామ ప్రభుత్వాన్ని కోరారు. బలిజ సామాజిక వర్గం వ్యాపార, వ్యవసాయ, విద్యా రంగాల్లో విశేష సేవలు అందించినప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో తగిన గుర్తింపు లభించలేదని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాయలసీమ బలిజ సామాజిక వర్గ ఆకాంక్షలను గౌరవించి, అర్హత, ప్రజాదరణ కలిగిన నాయకులకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఒక సామాజిక వర్గం డిమాండ్ మాత్రమే కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాలకు సమాన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేసే విజ్ఞప్తి అని అశ్వత్థామ అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# మధుమణి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం: మంత్రి ఫరూక్





## ఉచిత శస్త్ర చికిత్సల కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్

## ముఖ్యమంత్రి పి 4 కార్యక్రమంలో భాగంగా 50 లక్షల విలువ చేసే 100 ఉచిత శస్త్ర చికిత్సలు.

**నంద్యాల సిటీ బ్యూరో జూలై 21( నంది పత్రిక )** నంద్యాల మధుమణి ఆసుపత్రి ఆధ్వర్యంలో నంద్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో మధుమణి చారిటబుల్ సొసైటీ తరపున సోమవారం మొదలైన 36వ ఉచిత శస్త్ర చికిత్సల శిబిరంలో మొదటిరోజు చేసిన వైద్య పరీక్షలలో ఎంపికైన వారికి మంగళవారం నుండి శస్త్ర చికిత్సలు చేయడం ప్రారంభించారు. ఈ ఉచిత శస్త్ర చికిత్సల కార్యక్రమాన్ని మధుమణి ఆపరేషన్ థియేటర్ వద్ద రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఏటా ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.

ముఖ్యమంత్రి పి 4 కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం 100 కుటుంబాలలోని వారికి 50 లక్షలు విలువ చేసే 100 శస్త్ర చికిత్సలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వైద్యులు సేవా దృక్పథంతో పేదలకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. నంద్యాల నియోజకవర్గంలో పలు మండల కేంద్రాలలో ఆసుపత్రులను ఆధునీకరణ చేసి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ తమతోపాటు దేశంలో పేరెన్నిక గన్న ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు ఈ శిబిరంలో పాల్గొని అత్యున్నతస్థాయి ప్రమాణాలతో,అత్యంత ఖరీదైన పరికరాల వినియోగంతో శస్త్ర చికిత్సలు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు 200 మందికి ఉచితంగా ఓపిడిలో పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మధుసూదనరావు సేవలు నంద్యాల ఐఎంఏ కు గర్వకారణం అన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో ఈ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న వారు ఎవరూ లేరని ప్రశంసించారు. డాక్టర్ మధుసూదనరావు సేవలు వైద్యులకు స్ఫూర్తి దాయకమన్నారు. ఈ సందర్భంగా మధుమణి ఆసుపత్రి, నంద్యాల ఐఎంఏ తరపున మంత్రి ఫరూక్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్, నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, మధుమణి కుటుంబ సభ్యులు సింధు, చిత్తలూరు శేష ఫణి, ప్రభుత్వ పి 4 కార్యక్రమం కోఆర్డినేటర్ చెన్నయ్య,చికిత్సల కోసం వచ్చిన రోగులు వారి బంధువులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించి పరిష్కరించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నందిపత్రిక**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు మంగళవారం కోడుమూరు నియోజక వర్గం శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి తన నివాసం నందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి విచ్చేసిన వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించారు అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేష్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజున 20/07/26 నాడు ఉదయం ఏడు గంటలకు 16వ వార్డులో భాగమైన బుధవార పేట ఏరియాలో ని రాజీవ్ గృహకల్ప లో నెలకొని ఉన్న డ్రైనేజీ మంచినీటి కొళాయి పైపుల సమస్య పారిశుధ్య సమస్య పైన ప్రజల చేత సంతకాలు చేయించి నిన్న సాయంత్రం ఐదు గంటలకు కమిషనర్ ని కలిసి పై సమస్యలు పరిష్కరించాలని కోరగా మరియు 46 వార్డులోని చదువుల రామయ్య నగర్ లో డ్రైనేజీ కాలువ క్రింద మంచినీటి కొళాయి పైపులైను వెళ్లడం ద్వారా పైపులకు రంధ్రాలు ఏర్పడి డ్రైనేజీ కాలువ నీళ్లు పైపుల లోకి చేరడం ద్వారా అక్కడ ఉన్నటువంటి ప్రజలకు ఈ మధ్యకాలంలో 10 15 కుటుంబాల వారికి వాంతులు బేదులు కావడంతో తక్షణమే పైప్ లైన్ మార్చాలని ఈ సమస్య పైన కూడా కమిషనర్ ని కోరగా మంగళవారం ఉదయం ఏడు గంటలకు రాజీవ్ గృహకల్ప మరియు చదువుల రామయ్య నగర్ ప్రాంతాలను సందర్శించి అక్కడున్నటువంటి సమస్యలను ప్రత్యక్షంగా ప్రజలతో అడిగి తెలుసుకొని మీ సమస్యలను తక్షణమే పరిష్కారం చేస్తామని ప్రజలకు మరియు సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న అశోక్ లకు హామీ ఇవ్వడం జరిగినది కమిషనర్ వెంట వాటర్ ఏఈ జనార్ధన్ లైన్ మాన్ మధు వెల్ఫేర్ సెక్రటరీ కమిషనర్ వెంట ఉన్నారు ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించిన కమిషనర్ కి సిపిఐ నాయకులుఅభినందనలు తెలియజేశారు.



# ఎర్రగుంట్లలో కౌలు రైతులతో పొలం పిలుస్తోంది





**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 21:** బండి ఆత్మకూరు మండలం ఎర్రగుంట్ల బండి ఆత్మకూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ... రైతులు సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంట బీమా చేసుకోవాలని, సాగు దారులు కౌలు దారులు సైతం పంట బీమా చేసుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులను అనుసరించి ఆరుతడి పంటలు ఈనెల 30 వరకు విత్తనాలను విత్తుకోవచ్చని రైతులకు సూచించినట్లు తెలిపారు. ఇప్పటికే మొక్కజొన్న, సోయా చిక్కుడు సాగు చేసిన వారు కలుపు తీసుకొని, గంటులకు అవసరం మేరకు ఎరువులు వేసుకోవాలని సూచించారు. పొడి వాతావరణం కారణంగా రసం పీల్చే పురుగులు ఆశించడానికి అవకాశం ఎక్కువగా ఉందని, దీంతో రైతులు తమ పంటలకు పసుపు అట్టలు ఎకరానికి 10 పెట్టుకోవాలని, అలాగే ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి లీ ఒక లీటర్ నీటికి కలిపి స్ప్రే చేసుకోవాలన్నారు. తరువాత ఏపీఏ ఐఎంఎస్ యాప్ ద్వారా కౌలు రైతులు యూరియా, డిఏపి పొందవచ్చని రైతులకు సూచించినట్లు తెలిపారు.

**పంట బీమా తప్పనిసరి** ఖరీఫ్ సాంగ్ చేసిన పంటకు కచ్చితంగా పంటవేమా చేసుకోవాలని, ఎకరాకు వరికి రూ.800, మొక్కజొన్నకు రూ.660, జొన్నకు రూ.190, మినుముకు రూ.190, కొర్ర ,సజ్జ ఆముదం రూ.160, ఉల్లికి రూ.450 పంట రుణాలు తీసుకున్న బ్యాంకులో కానీ లేదా మీ సేవ కేంద్రంలో గానీ ప్రీమియం చెల్లించి పంట బీమా చేసుకోవాలని రైతులను ఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సునందన ఆయేషా పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పొరపాటువల్ల 14 లక్షల ఎకరాల భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



**రైతుల భూములను 22 ఏ లో పెట్టీ నేతలు,అధికారులు చేతులెత్తేస్తున్నారు.**

**22 ఏ నుంచి పేరు తొలగించాలంటే ఎమ్మెల్యే లు,ఎమ్మార్వో లు వాటాలు అడుగుతున్నారు.**

**బాధితులకోసం సమష్టి పోరాటం చేస్తాం...మొదటి అడుగుమాత్రమే.**

**పార్టీ కార్యాలయాలకు ప్రవేటు భూములు కొనుగోలు చేయలేరా.**

**ప్రజలసొమ్ముతో పార్టీ కార్యాలయాలు కట్టుకోవడానికి సిగ్గు పడాలి.**

**మాజీ డీజీపీ ఏ.బి.వెంకటేశ్వర రావు.**

**నంద్యాల సిటీ బ్యూరో జులై 21 ( నంది పత్రిక )** ప్రభుత్వం రైతుల భూములను 22 ఏ లో పెట్టీ పొరపాటుచేయడం వల్ల 14 లక్షల ఎకరాల భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,బాధితులకోసం సమష్టి పోరాటం చేస్తామని మాజీ డీజీపీ,సెంటర్ ఫర్ లిబర్టీ చైర్మెన్ ఏబీ వెంకటేశ్వర రావు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సెంటర్ ఫర్ లిబర్టీ వారి ఆస్తి హక్కుల కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రోల్ బ్యాక్ 22 ఏ ఉద్యమంలో భాగంగా నంద్యాల పట్టణంలో ఓ లాడ్జి లో మాజీ డీజీపీ,సెంటర్ ఆఫ్ లిబర్టీ చైర్మెన్ ఏబీ వెంకటేశ్వర రావు,సెంటర్ ఆఫ్ లిబర్టీ వ్యవస్థాపకులు నల్లమోతు చక్రవర్తి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పొరపాటువల్ల రాష్ట్రంలో 14 లక్షల ఎకరాల భూ యజమానులు ఇబ్బందులు పడటానికి కారణం ప్రభుత్వమే అన్నారు.రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిషిద్ధ జాబితాలో పెట్టడానికి ప్రభుత్వానికి ఏ హక్కు ఉందని ప్రశ్నించారు.నంద్యాల పట్టణంలో బాధితులు అధికంగా ఉన్నారని వారికోసం జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి వారికున్న అభ్యంతరాలు అడిగితెలుసుకుని బాధితుల కోసం సమష్టి పోరాటం చేస్తామని ఇది మొదటి అడుగు మాత్రమే,బాధితులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు.పద్మావతి నగర్ కు సంబంధించి 100 మంది బాధితులు వారి సమస్యను మా దృష్టికి తీసుకొచ్చారని అన్నారు.50 ఏళ్లుగా నంద్యాల మున్సిపాలిటీలో పోరాడుతున్న ప్లాట్ యజమానులకు మద్దతు ఇస్తామన్నారు.ప్రధానంగా రైతులు ఎదుర్కొంటున్న 22 ఏ సమస్యతో పాటు ప్రభుత్వ భూముల్లో పార్టీ కార్యాలయాలు కట్టుకోవడంపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రైతుల కోసం అర్.ఏ.అర్.ఎస్ లో సైంటిస్టులు కొత్త వంగడాలు సృష్టించి ఎంతో పేరు తెచ్చారని,అలాంటి భూమిలో కలెక్టర్ కార్యాలయం కట్టడం పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.నంద్యాలలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మార్కెట్ యార్డులో రెండు ఎకరాల స్థలం కేటాయించడం అప్రజా స్వామిగా భావిస్తున్నామన్నారు. అధికారంలో ఉన్నవారు ప్రభుత్వ భూములు తీసుకోవాలంటే ఆలోచించాలన్నారు.ఏడాదికి వెయ్యి రూపాయలు,99 పైసల లీకుల పేరిట ప్రభుత్వ భూములను కబ్జా చేసుకోవడం దారుణం అన్నారు.పార్టీల కార్యాలయాల కోసం ప్రవేటు భూములు కొనుక్కోలేరా,ప్రజల సొమ్ముతో పార్టీ ఆఫీసులు కట్టుకోవడానికి సిగ్గులేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.బ్రిటిష్,ఫ్రెంచ్ వాళ్ళలా ప్రతి జిల్లాలో తమ పరిపాలనా స్థావరాలు ఏర్పాటుచేసుకుంటున్నారని విమర్శించారు.వైసిపి హయంలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నసమయంలో సైతం ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయాలు కట్టుకోవడానికి ఆర్టీసీ స్థలాలు తీసుకున్న విషయాన్ని



గుర్తుచేశారు.నాడు వైసిపి,నేడు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం సైతం ఎవరి రాజ్యం ఉంటే వారు వారి సైనిక స్తవరలకోసం ప్రభుత్వ భూముల్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకుంటున్నారని,ప్రభుత్వాలు తమాషా చేస్తున్నారని పార్టీలకు డబ్బులు లేవా,విరాళాలు రావడంలేదా నిరుపేదల్లా ప్రజల సొమ్ముతో కట్టుకోవడానికి సిగ్గుపడాలి,ప్రభుత్వాలకు,నాయకులకు సిగ్గుపడేలా ప్రజలు గుణపాఠం చెపుతారన్నారు.రైతులకు 2014-19 మధ్య భూముల వివరాలు కంప్యూటీకరణలో విపరీతమైన తప్పులు దొర్లాయి అన్నారు.ప్రభుత్వాలకు రైతుల భూములను 22 ఏ లో పెట్టే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు.రైతుల భూములు 22 ఏ లో ఉన్న వాటిని సరిచేయమంటే అధికారులు చేతులెత్తేస్తూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు.ప్రభుత్వం 22 ఏ జాబితాను వెంటనే ఉపసంహరించుకుని 2014 జనవరి 1 నుంచి అడంగల్ ప్రామాణికంగా తీసుకొని అప్పట్లో ఎవరి పేరుమీద భూములు ఉన్నాయో ఆ విధంగా చేయాలని డిమాండ్ చేశారు.రైతులు 22 ఏ నుంచి పేరు తొలగించాలంటే ఎమ్మెల్యే లు,ఎమ్మార్వోలు వాటాలు అడగటం సిగ్గుచేటన్నారు.బ్రిటిష్ వారికంటే ఘోరంగా ఉన్నారని,రైతుల జోలికి వెళ్లలేదని,భూములు పండించేవారికి భూములు ఇచ్చారని అన్నారు.బ్రిటిష్ వారు రైతులవారి సెటిల్మెంట్ తో పట్టాలు ఇచ్చారు కానీ రైతుల భూములు మీ లా లాక్కోలేదని విమర్శించారు.ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కరించకపోతే తీవ్రమైన ప్రజా ఆగ్రహానికి గురికావాల్సివస్తుందని హెచ్చరించారు.నంద్యాలలో బాధితుల నుంచి వచ్చిన అర్జీ ల్లో 90 శాతం 22 ఏ బాధితులే ఉన్నారన్నారు.జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి వారి అభిప్రాయం తెలుసుకున్నాక భవిషత్తు కార్యాచరణ చేస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థిని చేయి విరగొట్టిన శ్రీ నారాయణ పాఠశాల యాజమాన్యంపై హెడ్మాస్టర్ పాఠశాల సిబ్బంది పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి--ఎఐఎస్ఎఫ్ --ఎఐవైఎఫ్.

### ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే శ్రీ నారాయణ ప్రైవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

### శ్రీ నారాయణ పాఠశాలనా..?సూపర్ మార్కెటా..?




**బేతంచెర్ల జులై 21 ( నందిపత్రిక ).**బేతంచెర్ల పట్టణంలోని శ్రీ నారాయణ పాఠశాల యాజమాన్యం,హెడ్మాస్టరు సురేష్ బాబు మరియు సిబ్బంది గత మూడు రోజుల కిందట విద్యార్థిని కాళ్ళ కింద వేసి క్రూరంగా తొక్కి, చేయి విరగొట్టిన శ్రీ నారాయణ ప్రైవేటు పాఠశాల హెచ్ఎం. సురేష్ బాబు పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ విషయంపై స్పందించిన ఎంఈఓ జరిగిన ఘటన పైన చర్యలు తీసుకుంటామని హామీతో నిరసన కార్యక్రమం విరమించారని వారు తెలిపారు.. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా కోశాధికారి ఉదయ్ కుమార్ లు మాట్లాడుతూ, బేతచర్ల పట్టణంలో శ్రీ నారాయణ ప్రైవేటు పాఠశాల విద్యార్థుల నుంచి,ఫీజుల రూపంలో వేలకు వేల రూపాయలు పీడిస్తూ, వసూలు చేస్తూ దానికి బదులుగా విద్యార్థులను చిత్రహింసలు పెట్టి,మానసిక ఆనందాన్ని పొందుతున్నారని వారు మండిపడ్డారు, 8వతరగతి చదువుతున్న విద్యార్థిని ఎలాంటి కారణం లేకుండా, మానసిక ఆనందం కోసం హెడ్మాస్టర్ సురేష్ పొత్తికడుపులో పిడిగుద్దులు గుద్దుతూ, విద్యార్థిని కాలి కింద వేసి క్రూరంగా తొక్కి చేయి విరగొట్టి గాయపరిచారని వారు ఆవేదం వ్యక్తం చేశారు. తక్షణమే శ్రీ నారాయణ ప్రైవేటు పాఠశాల గుర్తింపు రద్దుచేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలను, యూనిఫాం, పెన్నులు,షూ,టై,బెల్టు,బ్లేజర్, నాణ్యతలేని ఆహార పదార్థాలను అమ్ముతూ, సొమ్ము చేసుకుంటున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలను కొన సాగిస్తున్నారని, పూర్తిస్థాయి ఆధారాలతో ఎంఈఓకు,వారు చూపించారు. వాటి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా వాటిపైన స్పందించిన ఎంఈఓ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీతో వారి నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు, వాటి పైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోతే, జిల్లా అధికారులు కలెక్టర్, డీఈవో దృష్టికి తీసుకువెళ్తామని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు కుల్లాయి, అస్లాం, అక్రమ్, హరి, ధనుష్, వెంకీ, మనోహర్, జస్వంత్, సుశీల్, మధు, ఖదీర్ భాష, శివ, గౌరీ ఉదయ్, కిరణ్, హమీద్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ, పంటల భద్రతపై రైతులు, విద్యార్థులకు అవగాహన



**వెలుగోడు, జూలై 21 (నందిపత్రిక):** వెలుగోడు మోడల్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత, నమూనాల సేకరణ విధానంపై వ్యవసాయ మట్టి శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. అధికారులు మట్టి పరీక్షల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు, అనంతరం విద్యార్థులను పొలాలకు తీసుకెళ్లి మట్టి నమూనాల సేకరణను ప్రత్యక్షంగా చూపించారు.అనంతరం గుంతకందాల గ్రామంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించి రైతులకు ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే మార్గాలు, ఆరుతడి పంటల సాగు, వివరించారు. అలాగే కౌలు రైతులు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు.ఖరీఫ్ పంటలకు సంబంధించి నిర్ణీత ప్రీమియంతో బ్యాంకులు లేదా మీ-సేవ కేంద్రాల ద్వారా పంట బీమా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల డీఆర్‌సీ ఏడీఏ సరళమ్మ, డీఆర్‌సీ ఏవోలు హేమసుందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వాతి, గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు



## ఓటర్ల జాబితా సవరణ: ఆధార్‌పై తెలంగాణ సీఈవో కీలక ప్రకటన

తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఎన్యూమరేషన్ ఫామ్‌లు నింపడానికి ఆధార్ కార్డు తప్పనిసరి కాదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించేందుకు ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. అయితే, దరఖాస్తు ఫారాలు నింపే సమయంలో ఆధార్ వివరాలు సమర్పించడం తప్పనిసరి అని కొందరు భావిస్తుండటంతో సీఈవో ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. ఆధార్ కార్డు లేని కారణంగా ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు హక్కును కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఆధార్ కార్డు అందుబాటులో లేని అర్హులైన పౌరులు, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర గుర్తింపు పత్రాలను సమర్పించి ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు లేదా కొత్తగా నమోదు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. అర్హులైన ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఓటరు జాబితాలో తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా, సుదర్శన్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎన్నికల అధికారులతో (డీఈఓలు) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వారాంతం నాటికి జిల్లాల్లో ఓటర్ల గణన ప్రక్రియ కనీసం 90 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## అనస్తేషియా విభాగం ఆధ్వర్యంలో సి పి ఆర్ అవేర్నెస్ కార్యక్రమం చేపట్టిన కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అనెస్తీషియా విభాగం ఆధ్వర్యంలో నేషనల్ సీ.పీ.ఆర్ (సిపిఆర్ ) డే అవేర్‌నెస్ వీక్ సందర్భంగా మంగళవారం కర్నూలు జి.జి. హెచ్ లోని ఓల్డ్ లెక్చర్ గ్యాలరీ ముందు సీ.పీ.ఆర్ అవగాహన కార్యక్రమంవిజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్లు, నర్సింగ్ విద్యార్థులు, అధ్యాపకులు, ఆసుపత్రి శానిటేషన్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు ఇతర ఆరోగ్య సిబ్బందికి గుండెపోటు లేదా ఆకస్మిక గుండె ఆగిపోయిన సందర్భాల్లో సకాలంలో సీ.పీ.ఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం సీ.పీ.ఆర్ నిర్వహణకు సంబంధించిన ప్రాథమిక పద్ధతులను ప్రత్యక్షంగా ప్రదర్శించి, పాల్గొన్న వారికి శిక్షణ అందించారు.ఈ సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ సీ.పీ.ఆర్ అనేది ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన ప్రాణరక్షక నైపుణ్యమని, అత్యవసర పరిస్థితుల్లో ఇది అమూల్యమైన సహాయంగా నిలుస్తుందని తెలిపారు. గుండె ఆగిపోయిన తొలి కొన్ని నిమిషాల్లో సరైన విధంగా సీ.పీ.ఆర్ అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ప్రజల్లో సీ.పీ.ఆర్ పై అవగాహన పెంచేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. జూలై 21, 1956న కర్నూలు మెడికల్ కాలేజీ స్థాపించబడిందని, నేటితో ఆ చారిత్రాత్మక రోజుకు 70 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యంత పురాతన వైద్య విద్యాసంస్థల్లో ఒకటైన కర్నూలు మెడికల్ కాలేజీ, వైద్య విద్యతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో విశిష్ట సేవలు అందిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. అనెస్తీషియా విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రామ్ శివ నాయక్ మాట్లాడుతూ...అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వచ్చేలోపు అందించే సీ.పీ.ఆర్ బాధితుని ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.- సరైన పద్ధతిలో ఛాతిపై ఒత్తిడులు (చెస్ట్ కంప్రెషన్స్ ) ఇవ్వడం, అవసరమైతే కృత్రిమ శ్వాస అందించడం వంటి అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు. - సమాజంలో ఎక్కువ మందికి సీ.పీ.ఆర్ శిక్షణ అందితే ఆకస్మిక గుండె ఆగిపోయే ఘటనల్లో మరిన్ని ప్రాణాలను రక్షించగలమని తెలిపారు ఈ కార్యక్రమంలో అనెస్తీషియా విభాగానికి చెందిన అధ్యాపకులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్లు, నర్సింగ్ విద్యార్థులు,ఆసుపత్రి శానిటేషన్ మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రశ్నించే గొంతుకులను లాఠీలు తూటాలతో ఆపలేరు

### ఢిల్లీ జంతర్ మంతర్‌లో విద్యార్థియువజనులపై లాఠీచార్జ్ బీజేపీ నిరంకుశత్వానికి నిదర్శనం

### ఏ ఐ వై ఎఫ్, ఏ ఐ ఎస్ ఎఫ్

భారతదేశంలో లీకుల విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసేంతవరకు పోరాటం ఆగదు లాఠీలు తూటాలు బాష్ప వాయువులు విద్యార్థి యువజనుల ఉద్యమాలను ఆపలేరని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న లు హెచ్చరించారు ఢిల్లీలో జంతర్ మంతర్ లో శాంతియుతంగా పార్లమెంట్ మార్చి నిర్వహిస్తున్న విద్యార్థి యువకులపై పోలీసులు లాఠీచార్జి చేసి, బాష్ప వాయు ప్రయోగించి, అక్రమ అరెస్టులకు నిరసనగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న లు మాట్లాడుతూ పేపర్ లీకుల విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని గత నెల 6వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు, జులై 28 ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర పర్యావరణవేత సోనం వాగ్ చున్ 20 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తే స్పందించలేని బిజెపి ప్రభుత్వం అతన్ని అక్రమంగా హాస్పిటల్స్ కు తరలించడమే కాకుండా సోమవారం రోజున విద్యార్థులు యువకులు శాంతియుతంగా పార్లమెంట్ మార్చ్ లో భాగంగా ర్యాలీగా వెళుతున్న విద్యార్థి యువకులపై పోలీసులు లాఠీచార్జి చేసి బాష్ప వాయువులను ప్రయోగించి అక్రమంగా అరెస్టు చేయడం బిజెపి ప్రభుత్వం పాసిస్టు విధానానికి నిదర్శనమని వారు విమర్శచారు, కేంద్ర ప్రభుత్వని దేశంలో విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే మంత్రి పదవి నుండి భర్త రఫ్ చేసి జరిగిన సంఘటనలకు విద్యార్థులకు యువకులకు క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో పేపర్ లీకులకు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అలాకాకుండా అధికారం చేతిలో ఉందని ప్రశ్నించే గొంతుకలు నొక్కుతామని ప్రయత్నిస్తే మాత్రం కేంద్ర ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్, నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు అఖిల్, రవి, పెద్ద ఈశ్వర్, ప్రభాఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, నగర అధ్యక్ష కార్యదర్శులు అభి, అశోక్, నగర నాయకులు ఖాసీం, సురేంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల గొంతును అణచివేయడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరి

**పార్లమెంట్ ఎవరి సొంత జాగీరు కాదు, విద్యార్థుల స్వరాన్ని వినండి**

**జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జీని తీవ్రంగా ఖండిస్తున్నాము**

**నిరసన తెలిపే హక్కును అణచివేయడం ప్రజాస్వామ్యంపై దాడి**

**కర్నూలు డిసిసి అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు అకస్మాత్తుగా లాఠీఛార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది బి క్రాంతి నాయుడు తెలియజేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన పత్రిక ప్రకటనలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ విద్య, ఉద్యోగ అవకాశాలు, ఫీజుల పెంపు వంటి సమస్యలపై గళమెత్తిన విద్యార్థులను అరెస్టు చేయడం, గాయపరచడం అత్యంత బాధాకరం. నిరాయుధులైన విద్యార్థులపై శక్తిని ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలకు పూర్తి విరుద్ధం. విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జీపై తక్షణమే న్యాయ విచారణ జరిపించాలి. గాయపడిన విద్యార్థులకు ఉచిత వైద్యం మరియు నష్టపరిహారం అందించాలి. అమాయక విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులను వెంటనే ఎత్తివేయాలి. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కారం చూపాలి, అణచివేత కాదు. విద్యార్థులు దేశ భవిష్యత్తు. వారి గొంతును అణచడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోలేదు. నిరసన తెలిపే రాజ్యాంగబద్ధమైన హక్కును కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే. ఈ అన్యాయ చర్యను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. "విద్యార్థుల ఐక్యత వర్ధిల్లాలి" "ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి"శాంతియుతంగా ఆందోళన చేపట్టిన. విద్యార్థిని విద్యార్థులు, నిరుద్యోగులు, యువతీ యువకులపై పోలీసులు విచక్షణ రహితంగా లాఠీచార్జి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యతగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. రాజీనామా చేయాలని కోరుతూ విద్యార్థులుచేపట్టినఆందోళనను బిజెపి ప్రభుత్వం కేంద్ర బలగాలతో అణిచివేయడానికి ప్రయత్నించడం. దుర్మార్గమైన చర్య, ఇది మానవ హక్కులపై, ప్రజాస్వామ్యం పై దాడి మోడీ పుష్కర కాలంలో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో 152 సార్లు పేపర్ లీకేజీ జరిగింది. దాదాపు 7.5 కోట్ల మంది.విద్యార్థులు, నిరుద్యోగులు బాధితులుగా మిగిలిపోయారు. నిరాశ, నిస్పృహులకు గురై వేలాది మంది ఆత్మహత్య లు చేసుకున్నారు. ఈ పాపానికి ప్రధాని మోడీ పరిహారం చెల్లించక తప్పదు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాహుల్ గాంధీని ప్రధాని మోడీ విమర్శించడం తగదు. రాహుల్ గాంధీ అని వ్యంగ్యంగా విమర్శిస్తున్న ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు ఎందుకుభయపడుతున్నారో ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పవలసిన నైతిక బాధ్యత మోడీకి ఉంది. జన్..జెడ్ ఉద్యమంతో దేశం రగిలిపోక ముందే ! ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే! రాజీనామా చేయాలి. లేనిపక్షంలో శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ లాంటి దేశాల్లో సంభవించిన పరిస్థితులే! భారతదేశంలో ఏర్పడే! పరిస్థితి ఉందని క్రాంతి నాయుడు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి టి సిటి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మైనార్టీ సెల్ సెక్రెటరీ వశీ భాష మొదలగువారు పాల్గొన్నారు.

# మట్టి నమూనాల సేకరణ పై అవగాహన సదస్సు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 21** :బండి ఆత్మకూరు లోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఎనిమిదో తరగతి విద్యార్థిని,విద్యార్థులకు భూసార పరీక్షల ఆవశ్యకత, మట్టి నమూనాల సేకరణ విధానంపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.నంద్యాల డిఆర్సి ఏడి సరళమ్మ,మండల వ్యవసాధికారి పవన్ కుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ఒక సమావేశంలో వారు మాట్లాడుతూరైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించేందుకు భూసార పరీక్షలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే మట్టి నమూనాలను శాస్త్రీయ పద్ధతిలో ఎలా సేకరించాలో శిక్షణ అందించారు. అనంతరం విద్యార్థులను పాఠశాల ఆవరణలో మట్టి నమూనాల సేకరణ ప్రక్రియను ప్రత్యక్షంగా (డెమో) చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆబుదుర్ రాఫీ, సైన్స్ టీచర్ మీరాబాయి, వెటర్నరీ డాక్టర్ అనూష, డిఆర్సి ఏఓలు హేమ సుందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఏఈఓ అస్రఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థికి సన్మానం



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని గోకవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థి తనుష్ పదవతరగతి 2026 పబ్లిక్ పరీక్షలలో 522 మార్కులు సాధించి పాఠశాల స్థాయి తృతీయ స్థానం, జిల్లాస్థాయిలో మండలంలో ఎస్టీ కేటగిరి లో షైనింగ్ స్టార్ విజేతగా ప్రతిభ అవార్డును నంద్యాల జిల్లా మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డిల సమక్షమున ప్రతిభ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారాయుడు తనుష్ ను ఘనంగా సన్మానించారు. ఇతర విద్యార్థులు కూడా తోటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, కళిముల్లా, సురేంద్ర సింగ్, రసూల్ ఖాన్, విజయలక్ష్మి, పాఠశాల బృందం భక్తకన్నప్ప గురుకులం ఆవాస ప్రముఖ్ ఎం రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు..



# వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పంటల బీమా తప్పనిసరి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 21 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలో ఏడాది ప్రస్తుత పరిస్థితుల్లో ఖరీఫ్ పంట కాలంలో ఎల్నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని కనుక రైతులందరూ తప్పనిసరిగా పంట భీమా చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పంటల భీమా పథకం రెండు విధాలుగా వాతావరణ ఆధారిత భీమా మరియు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయడం జరుగుతుంది. వాతావరణ ఆధారిత భీమా కింద ప్రత్తి, అరటి, వేరుశనగ పంటలు మరియు పి.ఎం.ఎఫ్.బి.ఐ క్రింద మొక్కజొన్న,మినుము, జొన్న,ఆముదం, సజ్జలు, కందులు, ఉల్లి మరియు వరి పంటలు నోటిఫై చేయబడినవి. వాతావరణ ఆధారిత భీమా మరియు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద వివిధ పంటలకు కొరకు ఈ నెల 30.07.2026 తేదీ మరియు వరి పంటకు ఆగస్ట్ 15 తేదీ వరకు రైతులు ప్రీమియం చెల్లించుటకు అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి నరేంద్ర మాట్లాడుతూ వాతావరణ ఆధారిత భీమా కొరకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆమోదం పొందిన సంస్థ. రైతులకు ప్రీమియం చెల్లింపులు, క్లెయిమ్ వివరాలు వాటి సందేహాలను దానికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పూర్తిగా వివరించడం జరిగింది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో పంట భీమా అత్యంత ఆవశ్యకం అని తెలిపారు.

## సంపూర్ణ హక్కులతో స్థలానికి సేఫ్టీ :తలారి శ్రీనివాసులు



**శిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని ఇసుకపల్లి గ్రామంలో తమ పూర్వికుల హయాం నుండి నివసిస్తున్న మా ఇంటికి సంపూర్ణ హక్కులతో తన ఇంటికి స్థలానికి సేఫ్టీగా బండలు పాతుకున్నానని నంద్యాల తలారి శ్రీనివాసులు విలేకరులతో పేర్కొన్నారు. కొందరికి ఇతర ప్రాంతాల్లో దారులు ఇల్లు ఉన్నప్పటికీ అనవసరమైన ఆరోపణలు చేస్తూ ఇంటికి రాకపోకలు నిలిపివేసినట్లు అధికారులకు తెలియజేశారని అన్నారు.. అయితే తమ తాత ముత్తాతల హయాము నుండి సంపూర్ణ రిజిస్టర్ దస్తావేజులు దిశలు రాకపోకల రస్తా వేజులు కలిగి ఉన్నట్లు తలారి శ్రీనివాసులు పేర్కొన్నారు.. అనవసరమైన ఆరోపణలు చేసిన వారు ఎటువంటి ఆధారాలు గాని దస్తావేజులు గాని ఉంటే అధికారులకు నిరభ్యంతరంగా తెలియజేయవచ్చునని శ్రీనివాసులు పేర్కొన్నారు.. ఎటువంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసినవారు రాస్తా ఉన్నచోట ఇల్లు కట్టుకొని మా సొంత స్థలంలో రస్తా ఉందని కందూరు నాగేశ్వరరావు, కందూరు ఎరుకలి శెట్టి అనడం సమంజసం కాదని తలారి శ్రీనివాసులు పలికారు.

## ఆళ్లగడ్డలో వర్షాలు కురవాలని గంగమ్మకు బిందెలతో అభిషేకం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 21 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని గంగమ్మ వీధిలో మంగళవారం ఉదయం మహిళలు వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ గంగమ్మ తల్లికి బిందెలతో అభిషేకం చేశారు. సంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి, గ్రామంలో మంచి వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వీధికి చెందిన మహిళలు, రజక సంఘం అధ్యక్షుడు రమణ, జమ్మలయ్య, దిలీపు సుబ్బరాయుడు మేస్త్రి శ్రీను, వెంకటపతి, శీను తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్

తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. వరుసగా నాలుగో వారం కూడా సర్వదర్శనం (ఎస్ఎస్డీ) టోకెన్ల జారీని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. బుధవారం జారీ చేయాల్సిన గురువారం నాటి దర్శన టోకెన్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. తిరుపతిలోని మూడు కేంద్రాల్లో బుధవారం ఇవ్వాల్సిన టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, శుక్రవారం దర్శనం కోసం గురువారం మధ్యాహ్నం నుంచి టోకెన్లను యథావిధిగా జారీ చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# నాణ్యమైన రుచికరంగా భోజనం అందించాలి

**-మూత్రశాలలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలి - ఎంపిడిఓ మేరీ**



**కొత్తపల్లి - నంది పత్రిక :** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని నాణ్యమైనదిగా, రుచికంగా అందించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం మండలంలోని దుద్యాల గ్రామంలోని ఎంపీపీఎస్ స్పెషల్ పాఠశాలను తనిఖీ చేశారు. ముందుగా హాజరు రిజిస్టర్లు. ఇతరల రికార్డులను పరిశీలించారు అదేవిధంగా తరగతి గదులను, మూత్రశాలలను చూశారు. అనంతరం విద్యార్థులలోని నైపుణ్యాలను స్వయంగా పుస్తకాలను చదివించి పరిశీలణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే మధ్యాహ్నభోజనాన్ని నాణ్యమైన కూరగాయలు. అహారపదార్థలు ఇవ్వాలన్నారు. రుచికరంగా భోజనాన్ని అందించాలన్నారు. వంటశాల పరిసరాలను, పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులు వెళ్లే మూత్రశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచిచంచారు. విద్యార్థులకు అర్థవర్ధవంతమైన రీతిలో ఉపాధ్యాయులు భోధించాలన్నారు. పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు అన్ని పరిశుభ్రంగా ఉంచడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీప్యూటీ ఎంపీడీఓ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.



# గిరిజన గూడెంలనుఆకస్మికంగా సందర్శించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 21** : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారపురెడ్డి కుంట, నెమళ్ళ కుంట చెంచుగూడెంలను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పీవీఎస్ నాయుడు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి నాయుడు గిరిజనులతో ముచ్చటించారు. చెంచు గూడెంలలో ప్రభుత్వపరంగా అమలవుతున్న వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై గిరిజనులతో మాట్లాడారు. వి బి రాంజీ కార్యక్రమం కింద చేపడుతున్న కుంట పనులను ఆయన పరిశీలించారు. గిరిజనులందరూ రాంజీ పథకం ద్వారా చేపట్టే ఉపాధి పనులలో అందరూ పాల్గొని లబ్ది పొందాలని పేర్కొన్నారు. ఉపాధి పనులకు సంబంధించి గిరిజనులకు వేతనాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాలను గురించి గిరిజనులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ దత్తత తీసుకున్న నెమళ్ల కుంట గూడే న్ని కూడా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి నాయుడు సందర్శించారు. గూడెంలో నిర్వహిస్తున్న అగరుబత్తి శిక్షణ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అగర్బత్తి శిక్షణ విషయంలో గిరిజనులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. నెమలకుంట, నారపరెడ్డి కుంట ల లోని అంగన్వాడి కేంద్రాలను కూడా ఆయన తనిఖీ చేశారు. గిరిజన పిల్లలకు మధ్యాహ్న భోజనం పథకం సక్రమంగా అందుతుందా లేదా అన్న విషయాలను కూడా ఆయన పరిశీలించారు. వండిన వంటకాలను కూడా ఆయన స్వయంగా పరిశీలించారు. పాఠ్యపుస్తకాల పంపిణీ తో పాటు, బోధన విధానంపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గిరిజనులకు విద్యాబోధన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నెమళ్ల కుంట లో నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సిబ్బంది నిర్వహించిన ఆరోగ్య శిబిరాన్ని ప్రాజెక్ట్ అధికారి నాయుడు పరిశీలించారు. గిరిజన కుటుంబాలలోని ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సత్వరమే స్పందించి వారికి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ కేజీ నాయక్, ఇన్చార్జి ఎపిఓ రవీందర్ నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ శివలింగం తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# 53, 54 జీవోల ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలి

### జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత

**కర్నూలు సిటీ నందిపత్రిక** 53, 54 జీవోల ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత డిమాండ్ చేశారు. డిసిసి అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ సూచన మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుమలత, మరియు ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో అధికంగా ఫీజుల దోపిడీ అరికట్టాలి. పుస్తకాలు, యూనిఫామ్, అడ్మిషన్ పేరుతో అదనపు వసూళ్లను అరికట్టాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల ఫీజులను ఖరారు చేస్తూ 53, 54 జీవోల ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు మీసాల సుమలత, ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ లు కోరారు. ప్రవేటు పాఠశాలలో ఓవైపు ఫీజులను ఇష్టానుసారంగా పెంచుతూ దోపిడీ చేస్తున్నారని, మరోవైపు పుస్తకాలు యూనిఫామ్ అడ్మిషన్స్ ఫీజు పేరుతో అదనంగా వసుళ్ళకు పాల్పడుతున్న ఇటు ప్రభుత్వం గాని అటు అధికారులు గానీ అరికట్టడంలో ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు, రాష్ట్ర ప్రభుత్వం గానీ అధికారులు గానీ ప్రభుత్వ ఉత్తర్వులు అయినా 53, 54 జీవోల ప్రకారం ఫీజులు తీసుకునే లాగా ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ,




లేనిపక్షంలో డిసిసి అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు ఆదేశాల మేరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి టి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు లతీఫ్, మహిళా కాంగ్రెస్ ముంతాజ్ షెహనాజ్ రఫీయా బి మొదలగు వారు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఐ.డి కార్డుల పంపిణీ



**మద్రిపాడు జులై 21నంది పత్రిక :** మద్రిపాడు మండలం సింగనపల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులకు,పాఠశాల ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు సీతారామపురం మండలం ఏనుగుల వారి కొట్టాలు గ్రామానికి చెందిన లక్ష్మీశెట్టి రామ్ మరియు సుహాసినిలు స్టూడెంట్ ఐడెంటిటీ కార్డులు అందచేశారు.వాటిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు అవసరమైన ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వీరభద్ర కుమారి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జల సంరక్షణకు పటిష్ఠ చర్యలు





### నీరు కలుషితం కాకుండా.. వృథా నివారణపై ప్రత్యేక శ్రద్ధ

### ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లాలి

### కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని నిరంతరాయంగా అందించడంతో పాటు నీటి వృథా, కలుషితాన్ని పూర్తిగా నివారించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అశోక్‌నగర్, చదువుల రామయ్యనగర్, బుధవారపేట, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో పర్యటించి తాగునీటి సరఫరా, నీటి నాణ్యత, పైపులైన్ లీకేజీలను పరిశీలించారు.అనంతరం జొహరాపురం డంప్‌యార్డులోని నిర్మాణ వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించి, ప్లాంట్ స్థితి, పనితీరు విధానాన్ని పరిశీలించారు. విజయ థియేటర్ సమీపంలో నూతన సిసి డ్రైన్‌ను పరిశీలించారు. అలాగే మండిబజార్, జమ్మిచెట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తాగునీటి సరఫరా, పైపులైన్ల నిర్వహణ, లీకేజీల నివారణ, ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదుల పరిష్కారంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. పైపులైన్లలో ఎక్కడైనా లీకేజీలు లేదా నీటి కలుషితానికి అవకాశం ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తాగునీరు వృథా కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో నీటి సంరక్షణపై విస్తృతంగా



అవగాహన కల్పించాలని తెలిపారు.తాగునీటి సరఫరా విభాగ సిబ్బంది, అమినిటీస్ కార్యదర్శులు ప్రతిరోజూ నీటి నాణ్యతను పరీక్షిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తూ మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈ గిరిరాజ్, డీఈఈ పవన్ కుమార్, ఏఈలు జనార్ధన్, రాంమోహన్, శానిటరీ సూపర్వైజర్ రమేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, జిలానీ బాషా, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు మెడికల్ కాలేజీ 70 సంవత్సరాలు పూర్తి

### కర్నూల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** 1957 జూలై 21 న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి టిటి కృష్ణమాచారి చేతులమీదుగా ప్రారంభం“.. విశ్వవ్యాప్తంగా కర్నూలు మెడికల్ కాలేజీ వైద్యులు పేరు గడించారని ఎంతో గొప్ప వైద్యులను కర్నూలు మెడికల్ కాలేజీ సమాజానికి అందించింది అని భావి వైద్యులు కర్నూలు మెడికల్ కాలేజీ పేరు నిలబెట్టాలని అడిషనల్ డీఎంఈ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ అన్నారు. మంగళవారం కాలేజీ ప్రారంభించి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కౌన్సెల్ హాల్ యాందుబ్ వైస్ ప్రిన్సిపల్ లు మరియు విభాగాధిపతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1957 జూలై 21వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మాత్యులు టి టి కృష్ణమాచారి చేతుల మీదుగా డాక్టర్ సి. వెంకట రామయ్య మొట్టమొదటి ప్రిన్సిపాల్ గా మెడికల్ కాలేజీ ప్రారంభమైందని తెలిపారు. ఈ వైద్య కళాశాల నుంచి ఇప్పటికి దాదాపు 13 వేల మందికి పైగా వైద్యులను సమాజానికి అందించిందని తెలిపారు. 50 సీట్లతో ప్రారంభమైన కాలేజీ నేడు 250 సీట్లకు చేరిందని గతంలో పనిచేసిన ఎంతో మంది ప్రిన్సిపల్ నిబద్ధతతో పనిచేశారని వారి అడుగుజాడల్లోనే పని చేస్తున్నామని మరింత ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కళాశాల నుండి చదివి అత్యున్నత పేరుగాంచిన డాక్టర్ నూరి దత్తాత్రేయ ప్రపంచ ప్రఖ్యాత బ్రాంచ్ ప్రముఖులని 1970లోనే యునైటెడ్ స్టేట్స్ లో మొట్టమొదటి కంప్యూటర్ బ్రాంకోతెరపి చికిత్స చేసిన మొదటి ఫిజీషియన్ అని రాజకీయరంగంలో డాక్టర్ బాబురావు లోక్సభ సభ్యులు డాక్టర్ రవీంద్రారెడ్డి డాక్టర్ శైలజానాథ్, కళారంగంలో డాక్టర్ శ్రీపాద పినాకపాణి లాంటి ప్రముఖులు వివిధ రంగాల్లో రాణించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ సింధియా శుభప్రద, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ నాగేశ్వరరావు వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు

# బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో శక్తి యాప్ పై అవగాహన





**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 21 :** నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, ప్రసాదు,మహిళా కానిస్టేబుల్ లక్ష్మీదేవి బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాలలో శక్తి యాప్ పై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు.

నంద్యాల ఎస్పీ, ఆదేశాల మేరకు ఏ ఎస్ పి సుస్మిత రామనాథన్ ఉత్తర్వుల మేరకు యాప్ పై ప్రిన్సిపల్ రఫీ ఆధ్వర్యంలో శక్తి యాప్ గురించి సదస్సును నిర్వహించారు.శక్తి ఆప్ నంబర్ 7993485111 ను తెలిపి ఎక్కడైనను సైబర్ నేరములు జరిగినచో, ఫేక్ యాప్స్ వచ్చిన ఫేక్ మెసేజెస్ వచ్చినా వాటిని ఓపెన్ చేయరాదని వాటి వలన కలిగే ఆర్థిక నష్టాల గురించి వివరించారు. అట్లు జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, చిన్నపిల్లల పై అత్యాచారాలు జరిగిన,బాల్య వివాహంలు జరిగిన టోల్ ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేయాలని సూచించారు.

అమ్మాయిలు మహిళలు ఆపద సమయంలో శక్తి యాప్ నంబర్ కు వీడియో కాల్ గాని నార్మల్ కాల్ గాని చేస్తే వెంటనే పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయిల పట్ల ఎవరైనా చెడుగా ప్రవర్తించినచో నేరుగా స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని,లేదా 112,100 కు ఫోన్ చేసి చెప్పినచో పోలీసులు తక్షణమే స్పందిస్తారని శక్తి టీం బృందం వివరించింది. అమ్మాయిలు ఇంటికి వెళ్లిన తర్వాత తమ తల్లిదండ్రుల మొబైల్ నందు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోనవలెనని శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానాన్ని గురించి వివరించారు.

ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి బాల్యవివాహాల గురించి బాల్య వివాహములు చేయుట వలన కలిగే అనర్థాల గురించి విమెన్ వెల్ఫేర్ నంబర్ 181 గురించి వివరించారు. విద్యార్థులు

చెడు అలవాట్లకు లోను కాకూడదని గంజాయి గుట్కా మందు సిగరెట్స్ మొదలగు వాటికి అలవాటు పడకూడదని దాని వలన కలిగే అనర్థాలను వివరించి ప్రతి అమ్మాయి మహిళల మొబైల్ నందు శక్తి యాప్ ఉండాలని, శక్తి యాప్ ఒక రక్షణ కవచంగా ఉంటుందని తెలిపారు.

# సిద్ధమైన టిడ్కో గృహాల్లో చేరండి

### లబ్ధిదారులకు కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి

### త్వరితగతిన అన్ని వసతులు కల్పిస్తాం

### కొత్తగా అందుబాటులోకి 554 గృహాలు



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్మించి సిద్ధం చేసిన టిడ్కో గృహాలను పొందిన లబ్ధిదారులు వెంటనే వాటిలో చేరి నివాసం ప్రారంభించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన జగన్నాథగట్టుపై ఉన్న టిడ్కో గృహాలను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం టిడ్కో గృహాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఇప్పటికే సిద్ధంగా ఉన్న గృహాలను ఖాళీగా ఉంచకుండా లబ్ధిదారులు వెంటనే స్వాధీనం చేసుకుని నివాసం ప్రారంభించాలని కోరారు. టిడ్కో గృహ సముదాయాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, పోలీస్ ఔట్‌పోస్ట్, బస్సు సౌకర్యం తదితర మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.430 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ గృహాల్లో సి-159, సి-160, సి-161, సి-163, సి-164, సి-165, సి-166, సి-171, సి-172, సి-173, సి-174, సి-175, సి-242, సి-245, సి-246, సి-247 బ్లాకుల్లో కొత్తగా మరో 554 గృహాలు లబ్ధిదారులకు అందుబాటులోకి వచ్చినట్లు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులు నగరపాలక సంస్థ కార్యాలయంలో సంప్రదించి కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, టిడ్కో ఏఈ రక్షిత్, టిడ్కో స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్లలో ఆర్టీసీ బస్సు చోరీ.. సినిమాను తలపించిన ఛేజింగ్!

జగిత్యాల జిల్లా కోరుట్లలో మంగళవారం తీవ్ర కలకలం చోటుచేసుకుంది. స్థానిక బస్టాండ్‌లో నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సును ఓ ఆగంతకుడు దొంగిలించి పోలీసులను పరుగులు పెట్టించాడు. సుమారు 18 కిలోమీటర్ల మేర సినిమాను తలపించేలా సాగిన ఛేజింగ్ అనంతరం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే.. కోరుట్ల బస్టాండ్‌లోని 8వ నంబర్ ప్లాట్‌ఫామ్‌పై నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సును ఒక వ్యక్తి అకస్మాత్తుగా స్టార్ట్ చేసి నిజామాబాద్ వైపు వేగంగా నడిపాడు. దీనిని గమనించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది కలిసి బస్సును వెంబడించారు. మార్గమధ్యంలో కోరుట్ల, ఆరపేట, వెంకట్రావుపేట ప్రాంతాల్లో మూడు ద్విచక్ర వాహనాలను సదరు బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదాల్లో బైక్‌లపై వెళ్తున్న వారికి గాయాలయ్యాయి. అంతటితో ఆగకుండా, తనను వెంబడిస్తున్న పోలీసు వాహనాన్ని కూడా నిందితుడు ఢీకొట్టాడు. మెట్‌పల్లి వద్ద విద్యార్థులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ పాఠశాల బస్సును తృటిలో తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు మెట్‌పల్లి మండల పరిధిలోని గండి హనుమాన్ సమీపంలో జాతీయ రహదారిపై వాహనాలను అడ్డంగా ఉంచి బస్సును నిలువరించే ప్రయత్నం చేశారు. దీంతో వేగంగా వస్తున్న బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి నిలిచిపోయింది. వెంటనే బస్సులో నుంచి కిందకు దూకి పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.



# శిల్పా సూపర్ మార్కెట్ కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధం

### నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు

**నంద్యాల సిటీ బ్యూరో జూలై 21 ( నంది పత్రిక )** నంద్యాల శిల్పా సూపర్ మార్కెట్లో పనిచేస్తూ ఉపాధి కోల్పోయే ఉన్న సుమారు 42 మంది కార్మికులను ఆదుకోవడానికి, వారిని ఇతర సూపర్ మార్కెట్లు మరియు మాల్స్‌లోకి మార్చడానికి తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు తెలిపారు . మంగళవారం నంద్యాల మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ శిల్పా సూపర్ మార్కెట్ మూతపడటం వల్ల అక్కడి కార్మికులు ఉపాధి కోల్పోతామని ఆందోళన చెందుతున్న విషయం గౌరవ మంత్రి ఫరూక్ గారి దృష్టికి వెళ్లిందని తెలిపారు. కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, మంత్రి ఫరూక్ గారు స్వయంగా చొరవ తీసుకుని ఒక నెల రోజుల క్రితమే (టెండర్లు పూర్తి కాకముందే) తనకు ఫోన్ చేసి మాట్లాడారని చెప్పారు. కమిషనర్‌తో చర్చించి, నంద్యాలలోని వివిధ మాల్స్ మరియు సూపర్ మార్కెట్లలో ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయో వాటన్నింటినీ పరిశీలించి, ఈ 42 మంది కార్మికులకు మెరుగైన ఉపాధి కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారని ఆయన వివరించారు. కార్మికులకు ప్రస్తుతం శిల్పా సూపర్ మార్కెట్లో వస్తున్న జీతం కంటే ఎక్కువ వేతనం లభించేలా మంత్రి ఫరూక్ గారు స్వయంగా యాజమాన్యాలతో మాట్లాడారని, ఈ విషయాన్ని కార్మికులకు తెలియజేసి వారిని పిలిపించాలని ఆదేశించారని హరిబాబు పేర్కొన్నారు.

**శిల్పా కుటుంబం అడ్డుకోవడమే విచారకరం:** మంత్రి ఫరూక్ గారి ఆదేశాల మేరకు తాము కార్మికులను పిలిపించి, మాట్లాడటానికి ప్రయత్నించగా కార్మికులు కూడా రావడానికి సిద్ధపడ్డారని, అయితే శిల్పా కుటుంబం మరియు వారి సూపర్ మార్కెట్ మేనేజర్ కార్మికులను అడ్డుకున్నారని చైర్మన్ హరిబాబు తెలిపారు . "మీరు అక్కడికి వెళ్ళడానికి వీల్లేదు, మీరు మా దగ్గరే పనిచేస్తున్నారు" అని చెబుతూ కార్మికులను రానీయకుండా ఒత్తిడి తెచ్చారని అన్నారు. కార్మికుల మేలు కోసం చూస్తున్న ప్రత్యామ్నాయని మరియు మంత్రి ఫరూక్ గారి చొరవను శిల్పా కుటుంబం రాజకీయం చేస్తూ అడ్డుకోవడం సరికాదన్నారు.



**వచ్చే నెల 1వ తేదీ నుంచే ఉద్యోగాల్లో చేరవచ్చు:** కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని, మంత్రి ఫరూక్ గారు నిన్న కూడా ఈ విషయంపై మాట్లాడి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని చైర్మన్ హరిబాబు తెలిపారు. శిల్పా సూపర్ మార్కెట్ కార్మికులు 42 మంది ఎప్పుడు వచ్చినా సరే, వచ్చే నెల 1వ తేదీ నుంచే వారికి ఇతర మాల్స్‌లో మెరుగైన జీతంతో కూడిన ఉద్యోగాలు ఇప్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, కార్మికులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని అన్నారు.ఇప్పటికే రూ 1.34 కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించామని,మరో రూ 8.50 కోట్ల విలువైన పనులకు మార్కెట్ యార్డ్ కమిషనర్ కు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు.నూనె పల్లె మార్కెట్ యార్డులో కాంపౌండ్ నిర్మాణానికి రూ 10 లక్షలు మంజూరు చేసి పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.20 ఏళ్ల నాటి వ్యవసాయ మార్కెట్ యార్డ్కార్యలయాన్ని అదురికరించేందుకు రూ 10 లక్షలు కేటాయించామని అన్నారు.వర్షాలకు కారుతున్న షెడ్ల స్థానంలో కొత్త షెడ్లు నిర్మాణానికి 37 లక్షలతో పనులు మొదలయ్యాయని అన్నారు.రైతులకు,వ్యాపారులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రూ 27 లక్షలతో సి.సి.రోడ్డు నిర్మాణం చేపట్టామని,అలాగే అదనంగా 9 కొత్త దుకాణాలు నిర్మాణానికి రూ50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.రెండు దశాబ్దాల లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం మొదటిసారి అన్నారు.రైతు బంధు పథకం కింద మార్కెట్ యార్డ్ కు రూ 2 కోట్లు నిధులు మంజూరయ్యాయని,రైతులకు ఆర్థికంగా తోడ్పాటుగా 6 నెలలపాటు జీరో వడ్డీతో రుణాలు అందిస్తున్నామని చెప్పారు.రైతులకు సంబంధించి బస్తాకు కేవలం రూ 2 రూపాయలు చొప్పున గోదాముల్లో ధ్యానం నిలువ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు.గతంలో నెలకు 50 వేలు ఆదాయం ఉన్న యార్డు ప్రస్తుతం రూ 8.32 లక్షలకు చేరుకుందన్నారు.గతంలో వ్యవసాయ మార్కెట్ కు సంబంధించి న దుకాణాల్లో ఉన్నశిల్పా సహకార,శిల్పా మహిళా బ్యాంక్ ద్వారా

ఏడాదికి రూ 50 వేలు మాత్రమే వచ్చేవని,ప్రభుత్వ ఆదేశాల మేరకు వేలం పాటలు నిర్వహించడంతో దాదాపు రూ8.32 వేలు ప్రతినెల ఆదాయం వస్తుందని పేర్కొన్నారు.పారదర్శక పాలన,మెరుగైన నిర్వహణ ఫలితంగా అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు.రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా యార్డు ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దళిత వాడ లపై నిర్లక్ష్యం తగదు

### నెల రోజులైనా మురికి కాల్వలు శుభ్రం చేయడం లేదు

### -నూనెపల్లి హరిజన వాడలో డ్రైనేజీ సమస్యలు తిష్ట



**నంద్యాల ప్రతినిధి. జూలై 21 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా కేంద్రంలోని నూనెపల్లి హరిజన పేట కలెక్టరేట్ కు కూత వేత దూరం.కానీ డ్రైనేజి సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నూనెపల్లి హరిజన పేటలో మురికి కాల్వలు తీసే నాధుడే కరువైయారు. నెలకు ఒక్కరోజు, 2 నెలలకు ఒక్కసారి మురికి కాల్వలు తీసిపోతున్నారని, మళ్లీ వాళ్లు వచ్చేవరకు మురికి కాల్వలలో చెత్త, చెదారం పేరుకుపోవాల్సిందే నాని, కాలువలు రెగ్యులరగా తీయకపోవడంతో దూర్వసన తో అల్లాడిపోతున్నామని అక్కడి దళితులు సామాజిక శాంఖారావం పేరుతో సర్వేకు వెళ్లిన నాయకులకు తమ సమస్యలను వివరించారు. 28/ 38 ఏ ఇంటి నంబర్ గల సందులో కాలువలు తీయకపోవడంతో వర్షం పడితే చాలు డ్రైనేజి నుండి వచ్చే నీళ్లు, వర్షపు నీరు మోకాళ్ల వరకు వస్తుందని బయటికి రావాలంటే ఇబ్బందిగా ఉంటుందని అక్కడి నివాసిత ప్రజలు నాయకులతో వాపోయారు. మీరైనా పట్టించుకోండి.. మాసమస్యలు పరిష్కరించండి అంటూ నాయకులతో మొర పెట్టుకున్నారు. నెలలు తరబడి మురికి కాల్వలు సిల్ట్ తీయకపోవడంతో దుర్వాసనతో అల్లాడిపోతున్నామని స్థానికంగా దళిత ప్రజలు వాపోతున్నారు.379 సర్వే నంబర్ రిజిస్టర్ భూమి ఇళ్లు కట్టుకొని తరతరాలు ఇక్కడ ఉంటున్నాం. ఇంటికి పైపు లైన్ వేయమని మున్సిపల్ అధికారుల చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని, ఇంటి పట్టాలు చూపాలని చెప్పుతూ కాలయాపన చేస్తున్నట్లు మరో వ్యక్తి నాయకులకు సమస్యను విన్నవించాడు. అనంతరం సీఐటీయూ, కె వి పి ఎస్ నాయకులు దర్శనం. లక్ష్మణ్, తోట మద్దులు, వెంకట లింగంలు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు తక్షణమే హరిజన పేటలో నెలకొన్న డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హరిజన వాడలపైన అధికారులు, ప్రజా ప్రతినిధులు చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించాకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చెప్పడతామని హెచ్చరించారు. సర్వేలో సీఐటీయూ, కెవిపిఎస్ నాయకులు వీరసేన,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను అమలు చేయాలి..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, బ్యూరో చీఫ్ జూలై 21 నంది పత్రిక:** ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ పనుల్లో కార్మికుల వేతనాలు, స్థానికులకు ఉపాధి కల్పన, కార్మిక సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ఆయన సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే అన్ని రకాల అభివృద్ధి పనుల్లో వీలైనంత వరకు స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్మికుల ఎంపికలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాల కంటే తక్కువ చెల్లించకుండా సంబంధిత అధికారులు కచ్చితంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.సమావేశంలో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఎన్.ఎం.ఆర్., కాంటింజెంట్, దినసరి కార్మికుల కనీస వేతనాల సవరణపై సమీక్షించారు. నైపుణ్యం లేని (అన్‌స్కిల్డ్) కార్మికులకు గ్రామ పంచాయతీల్లో రోజుకు రూ.560, మున్సిపల్ పరిధిలో రూ.583, మిగిలిన ప్రాంతాల్లో రూ.605 చెల్లించాలని నిర్ణయించిన విషయాన్ని అధికారులు వివరించారు.అలాగే పాక్షిక నైపుణ్యం (సెమీ స్కిల్డ్) గల కార్మికులకు గ్రామ పంచాయతీల్లో రూ.611, మున్సిపల్ పరిధిలో రూ.635, ఇతర ప్రాంతాల్లో రూ.659 రోజువారీ వేతనం చెల్లించాలని, నైపుణ్యం కలిగిన (స్కిల్డ్) కార్మికులకు గ్రామ పంచాయతీల్లో రూ.669, మున్సిపల్ పరిధిలో రూ.695, ఇతర ప్రాంతాల్లో రూ.721 రోజువారీ వేతనాలు అమలులో ఉన్నాయని సమావేశంలో చర్చించారు.ప్రభుత్వ ఉత్తర్వులను అన్ని శాఖలు ఖచ్చితంగా అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించేలా అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్మికులకు నిర్ణయించిన వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప కార్మిక కమీషనర్ ఏ. టి. శ్రీనివాసులు, సంబంధిత శాఖల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగులో మెలకువలు పాటించాలి





**మహానంది, జూలై 21 (నంది పత్రిక):-** వరి పంట సాగులో రైతులు మెలకువలను పాటించాలని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ రవి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణ మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్త రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. వరి పంట సాగులో విత్తనాల ఎంపిక కీలకమన్నారు. యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు అన్నారు.ప్రస్తుత ఖరీఫ్ ఎల్నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని రైతులు పంటల సాగులో మెలకువలు పాటించాలన్నారు.రైతులు పైపాటుగా కాంప్లెక్స్ ఎరువులు వాడరాదని తెలిపారు. డి ఆర్ సి వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంలో సాగు ఖర్చులు తగ్గించుకోవాలని, విచక్షణారహితంగా యూరియా ఎరువులు వాడరాదన్నారు. జీవన ఎరువులు, ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ వంటి జీవ శిలీంద్ర నాశిని లను విరివిగా వాడాలన్నారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి.. రైతులు తాము వేసిన పంటలకు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి వెంటనే పంట నమోదు చేయించుకోవాలన్నారు.వరి పంటకు ఎకరాకు రూ.800 , మొక్కజొన్నకు రూ.660, మినుము రూ.190, అరటి రూ. 2,750 ప్రీమియం చెల్లించి పంట బీమా చేసుకోవాలని తెలిపారు.

వరి పంటకు ఆఖరి తేదీ ఆగస్టు 15 అని, మొక్కజొన్న , మినుము, అరటి పంటలకు జూలై 31వ తేదీ అన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో బీమా పథకం రైతులకు ఎంతో మేలు చేస్తుందని పంట వేసిన ప్రతి రైతు పంట బీమా చేయించుకోవాలని అన్నారు. పంట బీమా కొరకు క్రాప్ సోన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు , పొలం పాస్బుక్ జిరాక్స్, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ తో దగ్గర్లో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన అధికారి విశ్వద, పశు వైద్యులు డాక్టర్ శివానంద్, రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ పన్నుల వసూళ్లలో సున్నితంగా వ్యవహరించాలి..!



### లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### 49.53 శాతం వృద్ధి రేటుతో జిల్లా ముందంజ

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప బ్యూరో చీఫ్, జూలై 21 నంది పత్రిక** పెండింగ్ పన్నుల వసూళ్లలో అధికారులు సున్నితంగా, సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా వాణిజ్య పన్నుల శాఖ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాన ఆదాయ వనరులుగా నిలిచే పన్నులను ప్రతి వ్యాపారి, వృత్తిదారుడు, సంస్థ బాధ్యతాయుతంగా సకాలంలో చెల్లించాలని సూచించారు. ముఖ్యంగా ప్రొఫెషనల్ ట్యాక్స్ చెల్లింపుపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రొఫెషనల్ ట్యాక్స్ చట్టం ప్రకారం వ్యాపారులు, దుకాణాలు, కంపెనీలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వైద్యులు, న్యాయవాదులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, కాంట్రాక్టర్లు, గోదాములు, ఏటీఎంలు, బ్యాంక్ శాఖలు, ఫైనాన్స్ సంస్థలు, మొబైల్ టవర్లు తదితర వాణిజ్య, వృత్తి సంస్థలు తప్పనిసరిగా నమోదు చేసుకొని వర్తించే పన్నును ప్రభుత్వానికి చెల్లించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధానంగా పెండింగులో ఉన్న కేసులను గుర్తించి చట్టబద్ధ చర్యలు తీసుకోవడంతో పాటు, పన్ను చెల్లింపుదారులకు ఇబ్బందులు కలగకుండా సానుకూలంగా వ్యవహరిస్తూ బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే వివిధ శాఖల సమన్వయంతో వసూళ్ల ప్రక్రియను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వానికి ఆదాయం పెరగడంతో పాటు నిజాయితీగా పన్నులు చెల్లించే వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అంతకుముందు వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ జి. సుమతి జిల్లాలో వాణిజ్య పన్నుల శాఖలో ఇప్పటి వరకు పన్నుల వసూళ్లు, నమోదు, పెండింగ్ బకాయిలు, అమలు చర్యలపై సమగ్ర వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు.జిల్లాలో జూన్ 2026 వరకు నికర రాష్ట్ర వస్తు సేవల పన్ను వసూళ్లలో గత ఏడాదితో పోలిస్తే 49.53 శాతం వృద్ధి రేటు నమోదైందని, ఇది జిల్లాకు గణనీయమైన పురోగతిని తీసుకువచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన లక్ష్యాలను కూడా గడువులోగా పూర్తి చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో రూ.246.98 కోట్ల ఆస్తులు పన్ను బకాయిలు ఉండగా, ఇప్పటివరకు రూ.17.74 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 21,539 వస్తు సేవల పన్ను నమోదిత వ్యాపారులు ఉండగా, ఈ ఏడాది ఇప్పటికే 274 కొత్త నమోదులు, 42 కొత్త సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నమోదులు జరిగాయని అధికారులు తెలిపారు. వృత్తి పన్ను పరిధిలో కూడా కొత్తగా నమోదులు పెరగడం ఆదాయ విస్తరణకు దోహదపడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె. కేదారేశ్వరరావు తో పాటు, పి. పద్మావతి, సహాయ కమిషనర్ (రాష్ట్ర పన్నుల), కడప-× సర్కిల్, రవి కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ (రాష్ట్ర పన్నుల), కడప-×× సర్కిల్, జ్ఞానానంద రెడ్డి, సహాయ కమిషనర్ (రాష్ట్ర పన్నుల), ప్రొద్దుటూరు-× సర్కిల్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరునికి మంగళవారం విశేష పూజలు..!

### -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**పాణ్యం. ఎస్.కొత్తూరు. నంది పత్రిక . జులై 21.** పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల క్రిష్ణయ్య స్వామి ఆధ్వర్యంలో బ్రహ్మ ముహూర్తంలో ప్రాతఃకాల పూజలు, గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గుడిలో అఖండ దీపారాధన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో మరియు స్వామివారికి పాలాభిషేకము, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ను 24 వ తారీకు లోగా పూర్తి చేయాలి

## పోలింగ్ స్టేషన్లలో మార్పులు చేర్పులు ఉంటాయి
## పాణ్యం ఈఆర్వో /జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** పాణ్యం శాసనసభ కు చెందిన ఎస్ఐఆర్ ప్రక్రియ ను 24వ తారీఖు లోపల పూర్తి చేయాలని మరియు పోలింగ్ స్టేషన్ ల రేషనలైజేషన్ ఉంటుందని పాణ్యం శాసనసభ రాజకీయ పార్టీల ప్రతినిధులకు పాణ్యం ఈఆర్వో /జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాణ్యం ఈఆర్వో మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ గారు పాణ్యం శాసనసభ ఎస్.ఐ.ఆర్. కార్యక్రమ ప్రక్రియ మరియు ఎన్నికల కార్యకలాపాల పై రాజకీయ పార్టీ ల ప్రతినిధులు మరియు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఆర్ఓ/జె సి మాట్లాడుతూ... ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో భాగంగా దాదాపు 3లక్షల 35 వేలు ఎన్యుమరేషన్ ఫారం లు ఓటర్లకు అందజేయడం జరిగిందని వాటిలో కొన్ని వెనుకకు రాలేదని , 2002 ఎన్నికల ఓటర్ లిస్టులతో సరిపోల్చుకున్న తర్వాత ఆబ్సెంట్,షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ లను గుర్తించడం జరిగిందని వాటిని బిఎల్ఓ ల పరిధిలో వారికి లిస్ట్ ఇవ్వడం జరిగిందని వాటిని రాజకీయ పార్టీలు వెరిఫై చేసుకోవలసిందిగా కోరారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే 24 తారీఖు లోగా నివృత్తి చేసుకొని ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు.సందర్భంగా కల్లూరు ఏ ఈ ఆర్ ఓ /తాహసిల్దార్ ఆంజనేయులు సమావేశంలో వివరిస్తూ... కల్లూరు మండలంలో 10 పోలింగ్ స్టేషనులు మరియు ఓర్వకల్లు మండలంలో 4 పోలింగ్ స్టేషనుల ను ఓటర్లను దృష్టిలో ఉంచుకొని మార్పులు చేర్పులు జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల ఇంకా 7 కంటే ఎక్కువ పోలింగ్ స్టేషన్ లు ఉన్నవని వాటిని మార్చవలసిందిగా , ఓటర్లకు దూరంగా పోలింగ్ స్టేషన్ లు కూడా ఉన్నవి అవి కూడా ఓటర్ లకు దగ్గర గా మార్చాలి అని రాజకీయ పార్టీలు పాణ్యం



ఈఆర్వో ను కోరారు.ఈ సమావేశం లో ఏ.ఈ.ఆర్.ఓ /తాహసీల్దారులు కల్లూరు - ఆంజనేయులు , గడివేముల - వెంకటరమణ మరియు పాణ్యం - ప్రవీణ్ కుమార్, ఓర్వకల్ డిప్యూటీ తహసీల్దార్ షర్మిల , కల్లూరు ఏ ఎస్ ఓ ప్రతాప్ సాగర్, తెలుగు దేశం పార్టీ తరపున నాగేశ్వర రెడ్డి,జనసేన పార్టీ తరపున మంజునాథ్,వై.ఎస్.ఆర్. పార్టీ తరపున సురేష్, తరుపున సి పి ఎం రామకృష్ణ,సూరి మొదలగు వారు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 103ను రద్దు చేసి, పాత విధానంలోనే పదోన్నతులు కల్పించాలని మంత్రి ఫరూక్ కు సీఐల వినతి

**నంద్యాల సిటీ బ్యూరో జులై 21( నంది పత్రిక )**రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 103 వల్ల పోలీసు అధికారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే దానిని రద్దు చేసి పాత విధానం (జీవో నెంబర్ 54) ప్రకారమే పదోన్నతులు కల్పించాలని ఉమ్మడి కర్నూలు జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్లు అన్నారు . ఈ మేరకు మంగళవారం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని కలిసి సిఐల బృందం ఒక వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ గతంలో పోలీసు పదోన్నతులు, బదిలీలు జోన్ల వారీగా నాలుగు విభాగాలుగా సాగేవని అన్నారు . మే 14 వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 54 ప్రకారం.. డి.ఎస్.పి స్థాయి పదోన్నతులు రాష్ట్రస్థాయి పరిధిలో, సిఐ పదోన్నతులు జోనల్ పరిధిలో ఉండేలా నిర్ణయించారన్నారు. జూలై 15 న ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జీవో నెంబర్ 103 ద్వారా పాత నాలుగు జోన్లను రద్దు చేసి, రాష్ట్రస్థాయిలో మల్టీ లెవెల్ జోన్-1, మల్టీ లెవెల్ జోన్-2 లుగా విభజించారని వారు తెలిపారు. ఈ కొత్త విధానం వల్ల ఉమ్మడి రాయలసీమ జిల్లాలైన కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు తో పాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో పనిచేసే ఎస్సైలు, సిఐలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు.

**ఉదాహరణను వివరిస్తూ:** ఒకే తేదీన ఇద్దరు అధికారులు ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టినప్పటికీ.. మల్టీ లెవెల్ జోన్-1 లో ఉన్న అధికారికి త్వరగా పదోన్నతి లభించి సీఐగా, ఆపై డీఎస్పీగా ఎదిగే అవకాశం ఉంటుందని, అదే సమయంలో మల్టీ లెవెల్ జోన్-2 లో ఉన్న అధికారి సీఐ స్థాయిలోనే నిలిచిపోయే ప్రమాదం ఉందని అధికారులు మంత్రి ఫరూక్ కి వివరించారు. ఈ వ్యత్యాసాల వల్ల సీనియారిటీ ఉన్నప్పటికీ పదోన్నతుల్లో తీవ్ర వెనుకబాటుకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కావున, పోలీసు అధికారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, తీవ్ర నష్టం చేకూర్చే జీవో నెంబర్ 103 ను తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. గతంలో ఉన్న సక్రమమైన పాత విధానం ద్వారానే తమకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యపై గౌరవ ముఖ్యమంత్రి గారు, ఉన్నతాధికారులు మానవతా దృక్పథంతో స్పందించి, పోలీసు సిబ్బందికి న్యాయం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా పోలీసు అధికారులు కోరారు . వినతి పత్రం సమర్పించిన వారిలో పలువురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సంఘాల ప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ గారు మాట్లాడుతూ జీవో నెంబర్ 103 వల్ల మల్టీ లెవెల్ జోన్ల విభజనతో రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఎస్సైలు, సిఐ లకు జరుగుతున్న ప్రమోషన్ల వ్యత్యాసాలను, సీనియారిటీ నష్టాన్ని అధికారులు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. పోలీసు సిబ్బందిలో ఎలాంటి అసంతృప్తి ఉన్నా అది విధి నిర్వహణపై ప్రభావం చూపుతుందని, అందుకే ఈ జీవో పరమైన లోపాలను తక్షణమే గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి అలాగే సంబంధిత ఉన్నతాధికారుల వద్దకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అందరికీ సమానంగా, న్యాయబద్ధంగా పదోన్నతులు దక్కేలా పాత జీవో నిబంధనల ఆధారంగా తగిన నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వం తరపున కృషి చేస్తానని మంత్రి ఫరూక్ తెలిపారు



# కూటమి ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న దాడులు ఆపాలని డిమాండ్ చేస్తూ..నిరసన వ్యక్తం చేసిన వైసీపీ నేతలు






**నంద్యాల సిటీ బ్యూరో జులై 21 ( నంది పత్రిక )** మహిళపై రోజురోజుకూ పెరుగుతున్న ఆకృత్యాలకు అడ్డుకట్ట వేసేదెవరు..? చట్టాలు కేవలం కాగితాలకే పరిమితమా..?"అవును... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటిన నాటి నుంచి మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలు, అత్యాచారాలు, దారుణ హత్యలు పరాకాష్టకు చేరాయని... పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరికీ భద్రత లేకుండా పోయిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు!ఇది నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం సెంటర్! ఇక్కడ ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా వినతి పత్రం అందజేసి... అధికారంలో ఉన్న పాలకులు కళ్లు తెరవాలంటూ వైఎస్సార్సీపీ నేతలు గళమెత్తారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, స్టేట్ మహిళ విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా జోనల్ మహిళ ఇన్చార్జి గాజుల శ్వేతా రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాతమ్మతో పాటు భారీగా తరలివచ్చిన మహిళా నేతలు నేడు పెద్ద ఎత్తున నిరసన గళం విప్పారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా , మహిళా నేతలు మాట్లాడుతూ... "ఇటీవల గుంటూరులో ఏం జరిగింది..? బద్వేలులో ఏం జరిగింది..? కన్నతల్లి లాంటి ఆడపడుచులను దిగంబరంగా చేసి రోడ్డుపై అవమానించిన ఘటనలు చూస్తుంటే... ఇది నాగరిక సమాజమేనా అని గుండె తరుక్కుపోతుందని, సభ్యసమాజం తలదించుకునేలా దారుణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ హృదయ విదారక సంఘటనలు మన రాష్ట్ర ప్రతిష్టకే మాయని మచ్చగా మారాయని తీవ్రంగా విమర్శించారు. "అత్యంత దారుణమైన విషయమేమిటంటే... ఈ అఘాయిత్యాలకు ఒడిగడుతున్న నిందితుల వెనుక అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వస్తుంటే ఈ రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఎక్కడుంది..? రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నమోదు చేయడంలో జాప్యం చేస్తున్నారు. విచారణలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికార బలంతో నేరస్థులను కాపాడుతుంటే బాధితులకు న్యాయం ఎలా జరుగుతుంది..?" "చట్టం ముందు



అందరూ సమానమే అనే నమ్మకాన్ని ప్రజల్లో నిలబెట్టాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది! రాజకీయం వేరు... ఇంట్లో ఉండే ఆడపిల్లల భద్రత వేరు! పక్షపాతం లేకుండా, అధికార బలపరీక్షలు పక్కనబెట్టి నేరస్థులను కఠినంగా శిక్షించకపోతే... కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని వైకాపా నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరుస్తుందో... లేక ఈ అఘాయిత్యాలను నిర్లక్ష్యం చేస్తూ పోతుందో చూడాలి!" ఈ కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ అధ్యక్షురాలు హుస్సేనమ్మ, రాష్ట్ర మాజీ దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మాజీ వైస్ ఎంపీపీ పార్వతమ్మ, బనగానపల్లె అసెంబ్లీ అధ్యక్షురాలు షాజహాన్, మాజీ కౌన్సిలర్స్ కన్నమ్మ, సావిత్రమ్మ, నంద్యాల ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, వైసిపి నాయకుడు సాయిరాం రెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు టివి రమణ, స్టేట్ సెక్రటరీ మధుబాబు, స్టేట్ మైనార్టీ సెల్ సెక్రెటరీ ఇక్బాల్, స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ నాగేంద్ర, స్టేట్ జనరల్ సెక్రెటరీ యూనిస్ బాష, నంద్యాల జిల్లా వైసీపీ సెక్రటరీ దేవనగర్ బాషా, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు సుమంత్ రెడ్డి, వైసీపీ జిల్లా యూత్ వింగ్ సెక్రటరీ గగ్గుటూరు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేసా చంద్రశేఖర్, మరియు మహిళలు జిల్లా వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జి చేయడం హేయమైన చర్య



**నంద్యాల ప్రతినిధి. జూలై 21 . (నంది పత్రిక ):**నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిజెపి ఆధ్వర్యంలో చలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులు ఉద్యమకారులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరంకుశంగా లాఠీచార్జి చేయడాన్ని, భాష్ప వాయు గోళాలు ప్రయోగించడాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. దేశంలో ఉన్నటువంటి 23 లక్షల మంది నీట్ విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తూ దేశ విద్యారంగాన్ని గత 13 ఏళ్లుగా భ్రష్టు పట్టిస్తూ కేంద్ర విద్యా వ్యవస్థలోని నియంత్రణ సంస్థలను తమ జేబు సంస్థలుగా మార్చుకున్నారని వారు విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడుకోవడానికి దేశంలోనే ప్రముఖ శాస్త్రవేత్త సోనం వాంగ్ చుక్, ఇతర విద్యార్థి నాయకులు గత 20 రోజులకు పైగా నిరాహార దీక్షను కొనసాగిస్తున్నప్పటికీ కనీస పట్టింపు లేకుండా వ్యవహరించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమన్నారు. దేశ విద్యా వ్యవస్థ బాగుపడాలని పోరాటం చేస్తున్న వారిపై సంఘ్ పరివార్ శక్తులు, మనువాదులు, సోషల్ మీడియాలో విమర్శలు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. దేశభక్తి అంటే దేశంలో ఉన్నటువంటి ప్రజలపై, విద్యార్థులపై దాడులు చేయడం కాదని వారి అభివృద్ధిని కాంక్షించే పాలన జరగాలన్నారు.ప్రజాస్వామ్యంలో పాలకవర్గాలను ప్రశ్నించే గొంతులు నొక్కడం అంటే పాసిజాన్నీ అమలు జరపడమే అని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థి నాయకులతో చర్చలు జరిపి నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర క్యాబినెట్ నుండి తక్షణమే ధర్మేంద్ర ప్రధాన్ ను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

# మోసపూరిత కాల్స్‌ను నమ్మవద్దు

## కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు




**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** మున్సిపల్ కమిషనర్, ఎంహెచ్ఓ లేదా నగరపాలక సంస్థ అధికారులమని చెప్పి ట్రేడ్ లైసెన్స్ రుసుము, ఆస్తి పన్ను తదితర బకాయిలు చెల్లించాలని కోరుతూ వచ్చే మోసపూరిత ఫోన్ కాల్స్‌ను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఇటీవల ట్రేడ్ లైసెన్స్ రుసుము చెల్లించాలని కోరుతూ కొందరు అజ్ఞాత వ్యక్తులు ప్రజలకు ఫోన్ కాల్స్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు ఎవరూ వ్యక్తిగత ఫోన్ కాల్స్ చేసి ఆన్‌లైన్, యూపీఐ లేదా ఇతర డిజిటల్ చెల్లింపు విధానాల ద్వారా నగదు బదిలీ చేయాలని కోరరని స్పష్టం చేశారు.ట్రేడ్ లైసెన్స్ రుసుములు, ఆస్తి పన్ను లేదా ఇతర మున్సిపల్ బకాయిల చెల్లింపుల కోసం ప్రజలు నేరుగా నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గుర్తు తెలియని వ్యక్తుల ఖాతాలకు నగదు బదిలీ చేయవద్దని, అనుమానాస్పద కాల్స్ వచ్చిన వెంటనే నగరపాలక సంస్థకు సమాచారం అందించాలని కమిషనర్ కోరారు.

# నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు త్వరగా ఇవ్వాలి -సిపిఐ



**నంద్యాల ప్రతినిధి. జూలై 21 . (నంది పత్రిక ):**స్థానిక సాయిబాబా నగర్ లో ఉన్న స్వామి రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.సమావేశానంతరం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫారుక్ ని కలిసి మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో అన్ని వార్డులలో తిరిగి ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి దాదాపు నాలుగు వేల ఇంటి దరఖాస్తు అర్జీలను వ్యక్తిగతంగా సచివాలయాల దగ్గర ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఇప్పించడం జరిగింది తమరు దయవుంచి పేద ప్రజలకు న్యాయం చేయాలని అడగగా వెంటనే ఎమ్మార్వోకి ఫోన్ చేసి నంద్యాల పట్టణంలో ల్యాండ్ ఎక్కడ ఉందో వెరిఫై చేయండి మేము ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పి మీరు వెంటనే ఎమ్మార్వో దగ్గరికి వెళ్ళండి ఎమ్మార్వో ని కలవండి ల్యాండ్ గురించి మాట్లాడండి అని చెప్పగా మేము మరల ఎమ్మార్వో దగ్గరికి పోవడం జరిగింది . ఎమ్మార్వో మూడు నాలుగు సోట్ల ల్యాండ్ చూడడం జరిగింది ఎక్కడ అణువుగా ఉంటుందో అక్కడ త్వరగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్.సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న.సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు లక్ష్మీదేవి.భూమని శ్రీనివాసులు. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు ఏ ధనుంజయ్.మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ.తోపాటు సిపిఐ పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ పౌరులుగా ఎన్సిసి క్యాడేట్స్



**బనగానపల్లె జులై 21నందిపత్రిక** బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎన్సిసి లో ఎన్రోల్మెంట్ ఈ సందర్భంగా విద్యార్థులకు శారీరక మానసిక పరీక్షలను నిర్వహించి ఎన్సిసిలో ప్రవేశాన్ని కల్పించారు ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించిన వన్ ఆంధ్ర మెడికల్ కంపెనీ ఎన్సిసి కర్నూల్ కి చెందిన మేజర్ భూమన్యు అరుణ్ ఎన్సిసి పట్ల అవగాహన కలిగి ఉండాలని దేశభక్తికి, ఇతరుల పట్ల గౌరవం, హిందీ ఇంగ్లీష్ భాషలను నేర్చుకొనడానికి ఇది మంచి అవకాశం అని ఎన్సిసి లో పాల్గొని సామాజిక సేవ సామాజిక చైతన్యం సమాజం పట్ల గౌరవాన్ని పెంపొందించుకుంటూ ఉత్తమ పౌరులుగా తయారు కావడానికి ఎన్సిసి దోహద పడుతుందని అన్నారు.ఉత్తమ పౌరులు దేశానికి అవసరమని చదువుతోపాటు ఎన్సిసి లో ప్రవేశం పొందినట్లయితే మంచి అవకాశాలు పొందడానికి దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు అవకాశాలు ఉన్నప్పుడే అందిపుచ్చుకోవాలి అని విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో జె సి ఓ శ్యారాజు హవల్దార్ రవికుమార్ చెన్నయ్య భాస్కర్ రెడ్డి మరియు పాఠశాల ఎన్సిసి ఆఫీసర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు వరలక్ష్మి వేణుగోపాల్ లావణ్య అల్మాస్ తబసుం పూర్వ విద్యార్థి ఇబ్రహీం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# రీ-సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని మరింత వేగవంతం చేయాలి

## రైతులకు వేగవంతమైన సేవలందించి ప్రజా విశ్వాసాన్ని మరింత పెంచాలి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జులై 21(నంది పత్రిక):-** రీ-సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా వేగవంతంగా సేవలందించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ల్యాండ్ అండ్ సర్వే అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జి. జయలక్ష్మి రీ-సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, ప్రజలకు అందిస్తున్న రెవెన్యూ సేవల పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ల్యాండ్ అండ్ సర్వే ఎడి శ్రీరామ్ తదితర అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రీ-సర్వే, 22ఏ భూ సమస్యల పరిష్కారం, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ తదితర లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రీ-సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానాలకు తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. జూన్ నెలతో పోలిస్తే జూలై నెలలో ప్రజల అభిప్రాయంలో సుమారు రెండు శాతం మేర మెరుగుదల నమోదైందని పేర్కొన్నారు. ఈ సానుకూల ధోరణిని కొనసాగిస్తూ




ప్రజలకు మరింత నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియలో రైతులకు అవసరమైన సర్టిఫికెట్లు తహశీల్దార్లు, విలేజ్ సర్వేయర్ల ద్వారా ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేవల సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని చెప్పారు. కలెక్టరేట్ లేదా సంబంధిత ఏడి కార్యాలయాల పరిధిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌ల ద్వారా రైతులకు నేరుగా ఫోన్ చేసి వారి సమస్యలను తెలుసుకోవాలని, వాటిని సత్వరమే పరిష్కరించడం ద్వారా ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం, సానుకూల భావన మరింత పెంపొందేలా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రీ-సర్వే ప్రక్రియలో గణనీయమైన పురోగతి నమోదవుతోందని, ముఖ్యంగా ఆఫ్‌లైన్ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేసి అర్హులైన రైతులందరికీ సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# నంద్యాలలో రైల్వే స్థలాల ఆక్రమణల తొలగింపు..

## నిరాశ్రయులమయ్యామంటూ బాధితుల ఆవేదన



**నంద్యాల సిటీ బ్యూరో జులై 21 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని నూనెపల్లె ఫ్లైఓవర్ కింద ఉన్న ఇందిరానగర్ ప్రాంతంలో రైల్వే ట్రాక్‌ను ఆనుకుని నిర్మించుకున్న గృహాలను రైల్వే అధికారులు తొలగించారు. రైల్వే అభివృద్ధి పనుల్లో భాగంగా రైల్వే స్థలంలో ఉన్న నివాసాలను అధికారులు యంత్రాలతో తొలగించారు. ఇళ్లను ఒక్కసారిగా కూల్చివేయడంతో అక్కడ నివసిస్తున్న కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా ఇళ్లను తొలగిస్తే తాము ఎక్కడికి వెళ్లాలని, చిన్నపిల్లలు, వృద్ధులతో ఎలా జీవించాలని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. గతంలో ఏ ప్రభుత్వం వచ్చినా ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీలు ఇచ్చారే తప్ప, ఇప్పటివరకు ఎవరూ అమలు చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులు తమ వద్దకు వస్తారని, అనంతరం తమ సమస్యలను పూర్తిగా విస్మరిస్తున్నారని విమర్శించారు. రైల్వే అభివృద్ధి పనులు అవసరమే అయినప్పటికీ, ముందుగా బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాసం లేదా పునరావాసం కల్పించిన తర్వాతే ఇలాంటి చర్యలు చేపట్టాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ఘటన నంద్యాలలో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.




# పరిశ్రమలకు గడువులోనే అన్ని అనుమతులు మంజూరు చేయాలి






## పారిశ్రామిక పెట్టుబడులకు వేగవంతమైన అనుమతులే లక్ష్యం

## పెండింగ్ పారిశ్రామిక సమస్యల పరిష్కారానికి శాఖల సమన్వయం అవసరం

## పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూలై 21(నంది పత్రిక):-** జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన అన్ని అనుమతులను నిర్ణీత సర్వీస్ లెవల్ అగ్రిమెంట్ కాలపరిమితిలోనే మంజూరు చేస్తూ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, భూ సమస్యలు, మైనింగ్ లీజులు, పర్యావరణ అనుమతులు, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు, వెబ్‌ల్యాండ్ నవీకరణలు, పర్యాటకాభివృద్ధి, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెయిన్ సిమెంట్స్, రామ్‌కో, జేఎస్‌డబ్ల్యూ, జయజ్యోతి, అల్ట్రాటెక్ సంస్థలకు సంబంధించిన మైనింగ్, భూసేకరణ, భూ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, గ్రౌండ్‌వాటర్ ఎన్‌ఓసీ, రైల్వే సైడింగ్, అవుకు రిజర్వాయర్ నుంచి నీటి వినియోగానికి సంబంధించిన పెండింగ్ అంశాలను సమీక్షించి, వాటి పరిష్కారానికి రెవెన్యూ, గనులు, భూగర్భ జలాలు తదితర శాఖలు సమన్వయంతో సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిశ్రమలకు సంబంధించిన క్లియరెన్సులు, ఎన్‌ఓసీల కోసం దరఖాస్తు చేసుకునే పారిశ్రామికవేత్తలకు ప్రారంభ దశలోనే సరైన మార్గదర్శకాలు అందించి, సాంకేతిక లోపాల కారణంగా దరఖాస్తులు తిరస్కరణకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రెయిన్ సిమెంట్స్, రామ్‌కో, జేఎస్‌డబ్ల్యూ, జయజ్యోతి సంస్థలకు సంబంధించిన మైనింగ్ లీజు ప్రాంతాల్లో ఉన్న డి-పట్టా, భూ వివాదాలను రెవెన్యూ, గనుల శాఖ అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గత రెండేళ్లుగా అసైన్మెంట్ కమిటీ సమావేశాలు జరగలేదని, కొత్తగా డి-పట్టాలు కేటాయించే పరిస్థితి లేదని తెలిపారు. వెబ్‌ల్యాండ్ రికార్డుల నవీకరణకు రెండు వారాల గడువు నిర్ణయిస్తూ, జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో ఎంట్రీలను సరిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ భూసేకరణ, మ్యుటేషన్ పెండింగ్ కేసులు, అవార్డు ప్రతిపాదనలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల వినియోగానికి సంబంధించి ఎన్‌ఓసీ మంజూరులో నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. భూగర్భ జలాల శాఖ నిర్దేశించిన ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదిక సమర్పించిన వెంటనే నిబంధనల మేరకు ఎన్‌ఓసీ ప్రక్రియను వేగవంతం చేస్తామని కలెక్టర్ రెయిన్ సిమెంట్ ప్రతినిధులకు తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం ప్లాట్ల కేటాయింపుకు సిద్ధంగా ఉన్న పారిశ్రామిక పార్కుల వివరాలతో సమగ్ర నివేదిక రూపొందించి, స్థానిక పారిశ్రామికవేత్తలకు పెట్టుబడి అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. శ్రీశైలం, సున్నిపెంట, పాణ్యం ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. సున్నిపెంటలో నాణ్యమైన హెల్త్ రిసార్టులు, హోటళ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, పాణ్యం వద్ద వే-సైడ్ ఎమినిటీస్ అభివృద్ధి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పచ్చర్ల జంగిల్ క్యాంప్, శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో టూరిజం షాపులు, కేఫ్‌లు, సావనీర్ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని టూరిజం అధికారులకు సూచించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో జెన్కో, సెయిల్, సెకి, గ్రీన్ రెన్యూవబుల్ ఎనర్జీ, హీరో గ్రూప్, ఇండోసోల్ తదితర సంస్థల ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. పంప్డ్ స్టోరేజ్, సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న లీజు ఒప్పందాలు, భూ సెటిల్మెంట్, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రక్రియలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సింగిల్ డెస్క్ విధానం కింద జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి మొత్తం 11 దరఖాస్తులు అందగా, వాటిలో 7 దరఖాస్తులకు ఇప్పటికే సంబంధిత శాఖల ద్వారా అనుమతులు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు.

మిగిలిన నాలుగు దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ సబ్సిడీ, పన్ను రాయితీలు తదితర పథకాల కింద జిల్లాలోని ఉత్పాదక, సేవారంగాలకు చెందిన ఎనిమిది యూనిట్లకు రూ.72.28 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను మంజూరు చేయడానికి కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, రెయిన్ సిమెంట్స్, రామ్‌కో, జేఎస్‌డబ్ల్యూ, జయజ్యోతి, అల్ట్రాటెక్ సంస్థల ప్రతినిధులు, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రఘురాం, లీడ్ జిల్లా మేనేజర్ (ఎల్‌డీఎం) అయ్యప్పరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిశోర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం : బిసి రాజారెడ్డి

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 300 మంది పేద విద్యార్థులకు ఉచితంగా దుస్తుల పంపిణీ



**బనగానపల్లె జులై 21నందిపత్రిక** బిసి రాజారెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తన సొంత నిధులు రూ.1.50 లక్షలు విలువ చేసే దుస్తులను పేద విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్బంగా రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని బిసి రాజారెడ్డి అన్నారు. తన తండ్రి కీ.శే. బిసి గుర్రెడ్డి జ్ఞాపకార్థం ప్రతియేటా పేద విద్యార్థిని, విద్యార్థులకు తన సొంత నిధులతో ఉచితంగా దుస్తుల పంపిణీ కార్యక్రమం చేస్తున్నారన్నారు . అందులో భాగంగా ఈ ఏడాది కూడా బనగానపల్లె పట్టణం ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 300 మంది ముస్లిం మైనార్టీ విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా రెడీమేడ్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ.. 32 ఏళ్ల నుంచి ప్రతియేటా 300 మంది పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 32 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇవాళ 300 మంది ముస్లిం మైనార్టీ విద్యార్థిని విద్యార్థులకు రూ.1.50 లక్షలు విలువచేసే రెడీమేడ్ దుస్తులను అందజేశామన్నారు. తల్లిదండ్రులు పిల్లలను గారాబంగా పెంచడం తప్పులేదని కానీ వారికి చిన్నప్పటి నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలన్నారు. పెద్దలపట్ల గౌరవంగా మెలిగేలా చూడాలన్నారు. చిన్నపిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలన్నారు. చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో పెంచితే వారు మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రయోజకులుగా ఎదుగుతారన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దానిని గుర్తించి వారిలో ఆ నైపుణ్యం వెలికి తీసేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థులకు చదువుతో పాటు లోకజ్ఞానం కూడా ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ మజీద్, మహబూబ్ బాషా, నౌషాద్ బేగం, ఇస్మాయిల్, సుభాని, ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ అధినేత మహబూబ్ బాష, విజయ క్లాత్ స్టోర్ రాము, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు అల్తాఫ్, హుస్సేన్, ఎలక్ట్రికల్ షబ్బీర్, అహమ్మద్ హుస్సేన్, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షులు టిప్ టాప్ కలాం, విష్ణువర్ధన్ రెడ్డి, బొబ్బల లక్ష్మిరెడ్డి, హాజీ, సద్దాం, హబీబ్, హమాలీ కరిముల్లా, గౌండా బాబు, కార్పెంటర్ షబ్బీర్, టైలర్ రమణ, సుమంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎంపిఈవో ల న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలి

## గుజ్జుల గౌరిశ్వర్ నాయుడు

**నందికొట్కూరు జులై 21(నంది పత్రిక )** ఐదు నెలల పెండింగ్ జీతాలు చాలీచాలని జీతాలు ఉద్యోగ భద్రత లేకపోవడం ఎంపీఈవో లు తీవ్ర ఆందోళన గురి అవుతున్నారని తక్షణమే వారి న్యాయమైన డిమాండ్స్ ను నెరవేర్చి ఆదుకోవాలని వాల్మీకి బోయ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుజ్జుల గౌరిశ్వర్ నాయుడు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.మంగళవారం నందికొట్కూరు పట్టణం లో ఎంపీఈవోలు తమ డిమాండ్స్ సాధనకై వ్యవసాయ కార్యాలయము ముందు రాష్ట్ర వ్యాప్త సహాయనిరకరణ ఉద్యమం కార్యక్రమం చేపట్టారు. దీక్ష శిబిరమునకు సామజిక కార్యకర్త వాల్మీకి బోయ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుజ్జుల గౌరిశ్వర్ నాయుడు చేరుకొని వారికీ సంఘీభావం తెలిపారు.దీక్ష శిబిరం లో అయన మాట్లాడుతూ విధి లేఖనే ఆందోళన పట్టడం జరిగిందని ఐదు నెలలుగా జీతాలు పెండింగ్ ఉండడం, కనీస వేతనం సరిపోకపోవడం, ఉద్యోగ భద్రత లేదన్న ఆందోళన వారిలో మానసిక బాధ గురించేస్తునందన్నారు.కనీస వేతనం 35000 చేసి , ఉద్యోగ భద్రత కల్పిస్తూ, సాంక్షన్ పోస్టులుగా, ప్రమాద తీవ్రతో పాటు ఇతర ఉద్యోగ ప్రయోజనాలు కల్పించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాల్సిన అవసరం



ఉందన్నారు.ఎంపీఈవోల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో నియోజకవర్గం ఎంపీఈవో లు పాల్గొన్నారు.

# విశ్వాసం అద్భుత కార్యాలను సాధిస్తుంది

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.

**జూపాడుబంగ్లా. జూలై 21 . (నంది పత్రిక ):** విశ్వాసం అనేది మనిషి జీవితాన్ని మార్చగల మహాశక్తిఅని, ధర్మంపై విశ్వాసం, దైవంపై అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి ఎంతటి క్లిష్ట పరిస్థితులనైనా అధిగమించగలడని, విశ్వాసం ఉన్న చోట భయం తగ్గి, ధైర్యం పెరుగుతుందని, అసాధ్యమైన కార్యం కూడా సుసాధ్యమ వుతుందని, మన ఇతిహాసాలు, పురాణాలు ఇదే చాటుతున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన జూపాడుబంగ్లాలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంనందు వారు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలకు వారు ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం జి. వేంకట రమణయ్య శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహకులు ఇల్లూరి లక్ష్మీనారాయణ శ్రేష్ఠి, ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి,పుల్లయ్య, తిరుపాల్, జె. నాగపుల్లయ్య, రామయ్య, కృష్ణమూర్తి, నాగశేషులు, సిపాయి మల్లిఖార్జున గౌడ్ పాల్గొన్నారు.



# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటుపరం సరికాదు

### జివో నెం 396 ఉపసంహరించుకోవాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటుపరం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ యోచన సరైందికాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అభిప్రాయపడ్డారు. తక్షణమే జివో నెం: 396ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈశ్వరయ్య మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 296 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఈ కార్యాలయాలు ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ పర్యవేక్షణలో ఉంటాయి. ఏపీలోని 296 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు సేవలందిస్తూ, రాష్ట్రంలోని లక్షలాదిమంది డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండార్స్, కంప్యూటర్ ఆపరేటర్ లు పని చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో దస్తావేజు లేఖరులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె బాటపట్టారు. ప్రభుత్వ విధానాలకు, రిజిస్ట్రేషన్ సేవల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వారు నిరసనలకు సిద్ధమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పీపీపీ విధానంలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖరులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టి,ఈనెల 20 తేదీ నుంచి 31 వరకూ పూర్తిగా పెన్‌డౌన్ చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు ప్రభుత్వ విభాగాలను ప్రైవేటుకు అప్పగించే పావులు కదిపిన కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ఆధునీకరణ, పిపిపి పేరుతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సైతం ప్రైవేటీకరించడం తగదు. దీనిపై ముఖ్యమంత్రి వివరణ అసంతృప్తిగా ఉన్నది. ఆస్తుల విలువ పెరిగిన దృష్ట్యా రాష్ట్రంలోని పలుచోట్ల భూకుంభకోణాలు వెలుగుచూస్తున్నాయి. ప్రభుత్వ ఆధీనంలోనే పలు లోపాలు వెలుగుచూసినప్పుడు ప్రైవేటుకు అప్పగిస్తే అవినీతి, అక్రమాలు మరింత పెరిగి, పరిస్థితి దయనీయంగా ఉంటుందనడంలో సందేహం లేదు. కోట్లాది రూపాయల స్థిరాస్తి రిజిస్ట్రేషన్లను ఆధార్, పాస్‌పోర్టు సేవలతో రిజిస్ట్రేషన్లను పోల్చడం సరైనదికాదు. పాస్ పోర్ట్ కార్యాలయాలలో సంబంధిత పత్రాల వెరిఫికేషన్ మాత్రమే చేస్తారు. కానీ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో డాక్యుమెంట్స్ రూపకల్పన, భూ యాజమాన్య హక్కులు, ఆస్తుల బదిలీలకు సంబంధించిన కార్యక్రమం జరుగుతుంది. ఇంతటి కీలకమైన ప్రక్రియ ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలి. దీనిని ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పెట్టడం సరికాదు. రాష్ట్రంలో స్థిరాస్తులు, భూముల విలువలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో కీలకమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రైవేటు శక్తులకు అప్పగించడం దుర్మార్గం. రాష్ట్రంలో రానురానూ భూ వివాదాలు పెట్రేగిపోతున్నాయి. ఇందుకు కొందరు రాజకీయ నేతలు, అధికారులు ఆస్కారమిస్తున్నారు. 22ఏ భూముల సమస్యలు, అడ్డగోలు మ్యూటేషన్లు, డి పట్టా భూములను ఫ్రీహోల్డ్ చేయడం వంటి పలు సమస్యలు, కబ్జాల వంటి వివాదాలు విపరీతమవుతున్నాయి. పిపిపి విధానంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆస్కారమిస్తే అవి కేవలం లాభాపేక్ష కోసమే పనిచేస్తాయి. ప్రభుత్వ అజమాయిషీ కొరవడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ ప్రతిపాదనను విరమించుకుని ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచాలని; జివో నెం 396ను వెంటనే ఉపసంహరించుకోవాలని; పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, లోపాల నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిర్దిష్ట చర్యలు చేపట్టాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది.ఒక కార్పోరేట్ కంపెనీ కడుపు నింపటానికి, లక్ష మంది దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండార్స్, కంప్యూటర్ ఆపరేటర్ ల, వారి కుటుంబాల కడుపు కొట్టడం సరికాదు అని అన్నారు.

## బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ యస్ వి విజయమనోహరి



**కర్నూలు సిటీ నందిపత్రిక** కూటమి ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పూలమాల సమర్పించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ యస్ వి విజయ మనోహరి మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకూ పెరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వేధింపులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. మహిళలకు భద్రత కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.మహిళలపై దాడులకు పాల్పడుతున్న నిందితులపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇన్ని ఘటనలు జరుగుతున్నప్పటికీ మహిళా కమిషన్ స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని, చట్టాలను కఠినంగా అమలు చేసి మహిళల్లో భద్రతాభావం కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మాజీ యం యల్ ఏ కాంగటి శ్రీదేవి మరియు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్లు, మహిళ విభాగం నాయకులు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యలపై పోరాటమే హ్యూమన్ రైట్స్ లక్ష్యం: డాక్టర్ ఎం.యు. దువా

**పోరుమామిళ్ల, జులై 21: (నంది పత్రిక)**ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.యు. దువా గారిని ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో ఆల్ ఇండియా రైట్స్ సెక్రటరీ ఫణి రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సంస్థ చేపట్టాల్సిన కార్యాచరణపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణి రావు, ఆఫీస్ సెక్రటరీ కె ప్రవీణ్, సభ్యులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం.యు. దువా మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలపై దాడులు, మానభంగాలు, సాధారణ ప్రజలపై పెరుగుతున్న ఒత్తిళ్లు, సామాజిక అన్యాయాలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి ప్రాథమిక అంశాలపై ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపకుండా, ప్రజా సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న పరిస్థితి కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.మానవ హక్కుల కార్యకర్తలు ప్రజలకు రాజ్యాంగబద్ధమైన హక్కులపై అవగాహన కల్పించాలని, గ్రామాలు, పట్టణాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు సంబంధిత అధికారులను చట్టబద్ధంగా ప్రశ్నించడం, ఫిర్యాదులు చేయడం, అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం హ్యూమన్ రైట్స్ సభ్యుల బాధ్యత అని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే ప్రజలు మరియు హ్యూమన్ రైట్స్ సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు తెలుసుకుని వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో దేశంలోని ప్రస్తుత సామాజిక పరిస్థితులు, మహిళలు, చిన్నారుల భద్రత, విద్య, వైద్య సేవలు, పేద ప్రజల సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన చట్టపరమైన మార్గాలు, హ్యూమన్ రైట్స్ సభ్యులు ఎలాంటి అంశాలపై అధికారులను ప్రశ్నించాలి, ప్రజలకు ఎలా అండగా నిలవాలి వంటి పలు కీలక అంశాలపై డాక్టర్ ఎం.యు. దువా సభ్యులతో సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మన భూమా మన ధీమా కార్యక్రమం





## రామలక్ష్మి కొట్టాల డ్రైనేజి సమస్య నాలుగు నెలల్లో పూర్తి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 21, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని రామలక్ష్మి కొట్టాల కాలనీలోని డ్రైనేజి సమస్యను 25 లక్షలతో నాలుగు నెలల లోపు పూర్తిచేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ హామీ ఇచ్చారు. మంగళవారం రామలక్ష్మి కొట్టాల కాలనిలో మన భూమా మన దిమా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లుతూ ఎన్నికల ముందు ఈ ప్రాంతా వాసులకు నేను హామీ ఇవ్వడం జరిగిందని, యిచ్చిన మాట ప్రకారం డ్రైన్ సమస్య క్లియర్ చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు కాలువలను కేవలం వాళ్లు జోబులు నింపుకోవడం కోసమే వేశారని అన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలకె మున్సిపల్ మినిస్టర్ నారాయణతో మాట్లాడి 2కోట్లు అదనంగా సాంక్షన్ చేయించుకొని 4 కోట్ల రూపాయలతో డ్రైనేజీలు కాలువలు అభివృద్ధి చేయడం జరిగిందని, ఇంకా రాబోయే రోజుల్లో మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష, పట్టణ ఎస్సై రామకృష్ణారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి టిడిపి నాయకులు నాగాంజనేయులు టిడిపి కార్యకర్తలు భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







## వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మహానంద రెడ్డి దంపతులు



**సిరివెళ్ల (నంది పత్రిక)** తాడేపల్లి లోని మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసిన కోటపాడు గ్రామానికి చెందిన మహానంది రెడ్డి వారిసతీమణి విజయలక్ష్మి.పట్టు శాలువాలతో పూలదండలతో జగన్మోహన్ రెడ్డి గారిని సన్మానించారు. అనంతరం నంద్యాల జిల్లాలోని ప్రజా సమస్యల పై,ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి స్వయంగా అడిగి తెలుసుకొన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు..

## శ్రీశైల దేవస్థానం - సాలు మండపముల నిర్మాణము వివరణ



**శ్రీశైలం జులై 21(నంది పత్రిక)** దేవస్థానంలో సాలుమండపాల నిర్మాణము గౌరవ ముఖ్యమంత్రి వర్యుల ఆలోచనకు అనుగుణంగా శ్రీశైల అభివృద్ధి డ్రాఫ్టు మాస్టరు ప్లానులో "శివంమార్గం" (శివం-మార్గ్) పేరుతో పొందుపరచడమైనది. సదరు నిర్మాణం రాతికట్టడంతో కూడుకున్నది అయినందున మరియు టెండరు ప్రక్రియ పూర్తి అగుటకు సమయం పట్టే కారణంగాను, సదరు ప్రక్రియకు సంబంధించిన అన్ని విషయాలు నిబంధనల ప్రకారం రాబోవు సమావేశంలో ధర్మకర్తల మండలి ఆమోదమునకు లోబడే ముందస్తుగా టెండరు ప్రకటన జారీ చేయబడినది. అట్టి సమావేశములో ధర్మకర్తల మండలి పూర్తి స్వతంత్రముతో తీర్మానము ద్వారా తగు నిర్ణయము తీసుకొనవచ్చును.అయితే నిబంధనల ప్రకారము అట్టి నిర్ణయము ధర్మకర్తల మండలి సమావేశములోనే తీసుకొనవలయును. ఈ విషయములో ఏ ఒక్క సభ్యుడు కానీ చైర్మెన్ గారు కానీ తమ వ్యక్తిగత అభిప్రాయమును ప్రకటించుట సమంజసము కాదు. ఇందులో ఎవరి నుండి ఏవిధమైన ఒత్తిడికి అవకాశము మరియు ఎవరికినీ ఏవిధమైన ఉద్దేశ్యము లేదని స్పష్టంగా తెలియజేయడమైనది.అదేవిధంగా ఈ నెల 28న జరగబోవు ధర్మకర్తల మండలి సమావేశం నందు సదరు టెండరు వివరములను చర్చకు ప్రవేశపెట్టాలని కూడా నిర్ణయించడం జరిగింది. సదరు సమావేశం నందు ధర్మకర్తల మండలి వారు చేయు తీర్మానమును అనుసరించే సాలుమండప నిర్మాణం విషయమై తదుపరి నిర్ణయం గైకొనడం జరుగుతుందని తెలియజేయడమైనది. కాగా భక్తులకు మౌలికసదుపాయాల కల్పన, క్యూకాంప్లెక్సు నిర్మాణం వంటి అంశాలన్నీ కూడా ప్రస్తుతం వివిధ దశలలో ఉన్నాయి. ఆయా పనుల విషయములో త్వరితగతిన చర్యలు గైకొనబడుచున్నాయి. ఈ మౌలికసదుపాయాలకు సంబంధించిన నిర్మాణాలన్నీ మాస్టర్ ప్లాన్ లో కూడా పొందుపరచడం జరిగింది.

## అటవీ హక్కుల పరిరక్షణ కమిటీల ఏర్పాటు

### - ఐటీడీఏ ఆర్ఓఎస్ఆర్ ఇన్చార్జీ శేఖర్ రెడ్డి



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలో గిరిజనులకు ఆటవీహక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేశామని ఐటీడీఏ ఆర్ఓఎస్ఆర్ ఇన్చార్జీ శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శివపురం గూడెంలో డీప్యూటీ తహసీల్దార్ అరుణ ఆధ్వర్యంలో గిరిజనులకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులకు ఆర్ఎస్ఆర్ పట్టాలను ఇంతకు మునుపు కుటుంబ పెద్దలకు ఇచ్చామని వారు చనిపోవడంతో వారి వారసులకు తర్జుమా చేసి 5 మందికి పట్టాలు పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా అటవీ హక్కులను కాపాడు. కొనేందుకు అటవీ హక్కుల పరిరక్షణ కమిటీలను రెండింటిని ఏర్పాటు చేశామన్నారు. వీటికి చైర్మన్లుగా లింగస్వామి, కృష్ణలను నియమించామన్నారు. ఇందులో ఒక్కో కమిటీలో 15 మంది ఉంటారని 7 మహిళలు, 8 మంది పురుషులు ఉంటారని పేర్కొన్నారు. ఈ కమిటి సభ్యులు అటవీ భూములను కాపాడడం, గిరిజనులకు జీవీవనాధార పనులు కల్పించడం, అటవీ భూములు కబ్జాలకు గురికాకుండా చూసుకుంటారని తెలిపారు. గిరిజనులు ఏమైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని సూచించారు కార్యక్రమంలో ఐటీడీఏ పీఎన్ యూ ఏపీఐఓలు కమురుద్దీన్, ఎస్.ఎం భాషా, అటవీశాఖ ఎఫ్ఎస్ఓ రాంబాబు. గిరిజన సమాఖ్య మహిళా మండలి సీసీ యూసుఫ్,పలుశాఖల అధికారులు, గిరిజనులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు దిష్టి బొమ్మ దగ్ధం చేసిన యం ఆర్ పి యస్



**కర్నూలు సిటీ నందిపత్రిక** మందకృష్ణ మాది గారి ఆదేశాల మేరకు కర్నూలు టౌన్ లో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు భేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక మహిళా మంత్రిపై నీకు సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేయాలని, ఈ పదవిని పట్టుకొని ఊగులాడుతున్నావని అత్యంత హీనంగా, నీచమైన భావన వచ్చే విధంగా అంబటి రాంబాబు అవమానకరంగా మాట్లాడారూ ఈ వ్యాఖ్యలకు అంబటి రాంబాబు మాదిగ జాతికి, యావత్ మహిళా సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు అనంతరం దిష్టి బొమ్మ దగ్ధం చేశారు

## స్వర్గీయ శ్రీ యాగంటి సుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**విజయవాడ బ్యూరో చీఫ్ జులై 21 నంది పత్రిక**స్వర్గీయ శ్రీ యాగంటి సుబ్రహ్మణ్యం 51వ జయంతి సందర్భంగా ఈనెల 26. (ఆదివారం) ఉదయం 9:00 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించి, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించాల్సిందిగా మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షులు,మండల కార్యదర్శి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పాఠశాలలో విద్యా ప్రమాణాల స్థాయి పెరిగేలా

# 'మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్' అర్థవంతంగా నిర్వహించాలి

## మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ఏర్పాట్లపై అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం

**ఏలూరు బ్యూరో చీఫ్, జూలై , 21 నంది పత్రిక** పాఠశాలలో విద్యా ప్రమాణాల స్థాయి పెరిగేలా 'మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్' అర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్య, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం, పాఠశాలకుటుంబ సంబంధాలను పటిష్టపరచడం మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా ఈనెల 24వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తల్లితండ్రులు ఇద్దరూ తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలన్నారు. ఉదయం 9. 30 ని.ల నుండి మధ్యాహ్నం 12. 45 ని.ల వరకు కార్యక్రమం నిర్వహించాలని, పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయి, పాఠశాలలో సమస్యలపై కార్యక్రమంలో విస్తృతంగా చర్చించాలన్నారు. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగేలా రంగోలి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించాలని, . కార్యక్రమం అనంతరం విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనం చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాల విద్యా శాఖకు సంబందించిన లీప్ యాప్ ను విద్యార్థుల తల్లితండ్రులు ప్రతిఒక్కరూ డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్స్ అటెండెన్స్, తమ పిల్లల విద్య పురోగతి స్థాయి, మెరుగుపరుచుకునేందుకు తీసుకోవలసిన చర్యలు గురించి తల్లితండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు, పాఠశాల నిర్వహణ కమిటీ( ఎస్ ఎం సి) సభ్యులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలు, గ్రామ పెద్దలు, విద్యాశాఖ అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా ఆహ్వాన పత్రాలు ప్రతిఒక్కరికీ అందించాలని, స్థానిక



ప్రజాప్రతినిధుల ఆహ్వానం విషయంలో ప్రోటోకాల్ ను తప్పనిసరిగా పాటించాలన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సందర్భంగా ప్రతి విద్యార్థికి సంబంధించిన ప్రోగ్రెస్ కార్డు, హాజరు వివరాలు, విషయాల వారీగా అభ్యాస స్థాయి, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ( ఎఫ్ ఎల్ ఎన్) పురోగతి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సహపాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనడం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై తల్లిదండ్రులకు సమగ్ర సమాచారం అందించాలన్నారు. .

# జిల్లాలో ఆగస్టు నెలలో 26 గ్రామాలలో 14,153 వేల పట్టాదారు పుస్తకాలు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం

## జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి

**ఏలూరు, బ్యూరో చీఫ్ జూలై , 21 నంది పత్రిక** జిల్లాలో ఆగష్టు నెలలో 26 గ్రామాలలో 14 వేల 153 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమీషనర్ జి. జయలక్ష్మి కి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి 22ఏ దరఖాస్తుల పరిష్కారం, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, రీ సర్వే , ఐవిఆర్ఎస్ సర్వే, రెవిన్యూ సమస్యల పరిష్కారం, తదితర అంశాలపై రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమీషనర్ జి. జయలక్ష్మి మంగళవారం రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఆగష్టు నెలలో 26 గ్రామాలలో 14 వేల 153 మంది రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి



చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకుసంబందించి ఈ-కెవైసి పూర్తి చేస్తున్నామన్నారు. 22ఏ భూ సమస్యలకు సంబంధించి 410 దరఖాస్తులు అందాయని, వాటిలో 107 ఆమోదించమని, నిబంధనల మేరకు లేని 109 దరఖాస్తులను అందుకు గల కారణాలు తెలియజేస్తూ తిరస్కరించామన్నారు. మిగిలినవి నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రెవిన్యూ సేవలకు సంబంధించి ఐవిఆర్ఎస్ సర్వే లో జిల్లాలో 67. 8 శాతం, ప్రజల సంతృప్తి స్థాయిని సాధించామని, అదేవిధంగా ఎఫ్. లైన్ సర్వేలో 74 శాతం సాధించామని, ఇది మరింత మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమీషనర్ జి. జయలక్ష్మి మాట్లాడుతూ 22ఏ భూ సమస్యలకు సంబంధించి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆగష్టు నెలలో పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ ఎం. శ్రీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులతో రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల కీలక భేటీ

## - ఆక్వా, పొగాకు రంగాల సమస్యల పరిష్కారానికి కేంద్రానికి వినతులు

**న్యూఢిల్లీ, బ్యూరో చీఫ్ జూలై 21 నంది పత్రిక** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల బృందం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులను విడివిడిగా కలిసి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించింది. ఈ సందర్భంగా ఆక్వాకల్చర్, పొగాకు రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించింది. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌ను ఆయన నివాసంలో కలిసి అమరావతిలో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ (ఎన్ ఎఫ్ డి బి) ప్రాంతీయ కార్యాలయం, ఆక్వా క్వారంటైన్ ఫెసిలిటీ( ఏ క్యూ ఎఫ్) ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జీవో నెం.146 ద్వారా అమరావతి సమీపంలో 7.89 ఎకరాల భూమిని కేటాయించిందని, డీపీఆర్ తయారీ, పరిశీలనలు, ఆర్థిక అనుమతులు, నిధుల విడుదల, టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి 2028 నాటికి నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ కేంద్రాల ఏర్పాటుతో ఎన్ ఎఫ్ డి పి ప్రాంతీయ కార్యాలయం, ఆక్వా క్వారంటైన్ ఫెసిలిటీతో పాటు శిక్షణా కేంద్రం అందుబాటులోకి వచ్చి ఆక్వా రంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అనంతరం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను ఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో కలిసి ఆక్వా, ఎఫ్‌సీవీ ( ఎఫ్ సి వి) పొగాకు రంగాల సమస్యలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రొయ్యల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉందని, ఈ రంగంపై లక్షలాది మంది రైతులు, కార్మికులు, హేచరీలు, ఫీడ్ తయారీదారులు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతిదారులు ఆధారపడి ఉన్నారని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధరలు తగ్గడం, ముఖ్యంగా ఫీడ్ ధరలు పెరగడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ఫిష్ మీల్ ఎగుమతులను నియంత్రించి దేశీయ అవసరాలకు ప్రాధాన్యత కల్పించాలని, అలాగే నమోదు చేసుకున్న రొయ్యల ఫీడ్ తయారీ సంస్థలకు మాత్రమే పరిమిత స్థాయిలో, తగిన నియంత్రణలతో 2021 నాటి విధానాన్ని అనుసరించి జన్యుమార్పిడి( జిఎం) సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఈ చర్యల



ద్వారా ఫీడ్ తయారీ వ్యయం తగ్గి రైతులకు ఉపశమనం కలగడంతో పాటు భారత రొయ్యల ఎగుమతుల పోటీతత్వం, విదేశీ మారకద్రవ్య ఆదాయం, లక్షలాది కుటుంబాల జీవనోపాధి రక్షించబడుతుందని తెలిపారు. అలాగే, పొగాకు ఎగుమతులకు ప్రోత్సాహకాలు కల్పించాలని కోరుతూ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. భారతదేశ ఎఫ్‌సీవీ పొగాకు ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఈ రంగంపై లక్షలాది మంది రైతులు, కూలీలు ఆధారపడి ఉన్నారని వివరించారు. నూ జశీఎవ 2401 కింద ఉన్న అన్‌మాన్యుఫ్యాక్చర్డ్ పొగాకుకు =శీణుజ్హూ పథకాన్ని వర్తింపజేయడంతో పాటు ×త్వవతీవర్ జునఝుశ్రీఊయ్ఊశీఅ రాఎష్ట్రవఎవ (చీ×కూ ా=ాయూూనాాచీ) పరిధిలోకి తీసుకురావాలని కోరారు. 2021-22లో భారత్ నుంచి ఎఫ్‌సీవీ పొగాకు ఎగుమతులు 105.21 మిలియన్ కిలోలు, రూ.2,909.99 కోట్ల విలువ ఉండగా, 2025-26 నాటికి 155.05 మిలియన్ కిలోలకు, రూ.7,782.98 కోట్ల విలువకు పెరిగాయని తెలిపారు. జింబాబ్వే, బ్రెజిల్ వంటి దేశాలు తమ ఎగుమతిదారులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తున్న నేపథ్యంలో, అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు ఎగుమతిదారులు పోటీ పడేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలను త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆక్వా, పొగాకు రైతుల సంక్షేమం, ఆయా రంగాల స్థిరమైన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రుల బృందం స్పష్టం చేసింది. కేంద్ర మంత్రులు ఈ అంశాలను ప్రాధాన్యతతో పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించింది.

ఈ సమావేశాల్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస రాజు, రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ రఘురామ కృష్ణంరాజు, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, తెనాలి శ్రవణ్ కుమార్, కలిశెట్టి అప్పలనాయుడు, సానా సతీష్, భరత్, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పురందేశ్వరి, బీద మస్తానీ రావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలి...

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....

**కొత్తపేట బ్యూరో చీఫ్ జులై 21 నంది పత్రిక**

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. అమరావతిలో జరిగిన 'యూనిట్ ట్రైనింగ్ క్లాస్' (క్యాడర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్) లో ఆయన పాల్గొని ప్రసంగించారు. సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, రాజధాని నిర్మాణంతో పాటుగా రాష్ట్రానికి వెల్లువెత్తుతున్న పెట్టుబడులు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఒకపక్క అభివృద్ధి చేస్తూనే మరోపక్క సంక్షేమాన్ని అమలు చేస్తున్న విధానాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు.



# ఆళ్లగడ్డలో రెండోరోజు దస్తావేజు లేఖరుల సమ్మె



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 21 నంది పత్రిక** ఆళ్లగడ్డపట్టణంలో దస్తావేజు లేఖరుల నిరవధికసమ్మె రెండవ రోజుకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 396 ను తక్షణమే రద్దు చేయాలని మంగళవారం ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణంలో దస్తావేజు లేఖరులు స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహక్కులు, ఉపాధి పరిరక్షణ కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలు పులో భాగంగా దస్తావేజు లేఖరులు పెన్ డౌన్ పాటిస్తున్నామన్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ సేవలను ప్రైవేటు పరం చేసే నిర్ణయం, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం విర మించుకోవాలన్నారు. దస్తావేజు లేఖరుల లైసెన్సను పునరుద్ధరించడంతో పాటుగా లేఖరులు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే జీవో నెం 396ను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ నెల 31వ తేదీ వరకు పెన్డేన్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జేబులోన్ రాజేంద్ర ప్రసాద్, పత్తి రామ సుబ్బయ్య, యమ్.సంజీవ రాయుడు, నాగేంద్ర. తోట వెంకటసుబ్బయ్య, పోల్డస్ దాస్ మధు,జి. మహబూబ్ బాషా, నగరం భాష, మెహరాజ్, సహబుద్దీన్, మహమ్మద్ రఫీ, దశమి ప్రసాద్, విశ్వం, అశోక్, రాజశేఖర్, సాయి, హరిబాబు, గిరిబాబు, ముస్తాక్, ఆర్ ప్రసాద్, జి పవన్, ఓబులేసు,, ఈశ్వర చైతన్య, డిటిపి ఆపరేటర్లు, పుల్లయ్య, చాగలమర్రి మురళి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట బీమా చేసుకోవాలి..



**చాగలమర్రి జూలై 21 నంది పత్రిక** రైతులందరూ తప్పక పంట బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ తెలిపారు. మండలంలోని చిన్న వంగలి గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఖరీఫ్ పంట కాలంలో ఎల్ నినో ప్రభావం వలన వర్ష భావ పరిస్థితులు ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని రైతులందరూ తప్పనిసరిగా పంట బీమా చేసుకోవాలని తెలిపారు. పంట బీమా పథకం రెండు విధాలుగా ఉంటుందన్నారు. వాతావరణ ఆధారిత భీమా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యువజన పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. వాతావరణ ఆధారిత భీమా క్రింద ప్రత్తి,అరటి, వేరుశనగ పంటలు, పీఎం ఎఫ్ బి ఐ క్రింద మొక్కజొన్న, మినుము, ఆముదం సజ్జలు, కందులు, ఉల్లి, వరి పంటలు నోటిఫై చేయబడిన వి అన్నారు. ఈ పంటలకు ఈనెల 30న, వరి పంటకు ఆగస్టు 15, రైతులు ప్రీమియం చెల్లించేందుకు అవకాశం ఉందని తెలిపారు. అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి, నరేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు మంజుల, రేవతి, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

# కాశి నాయన నామస్మరణ ఆరాధన మహోత్సవాలు...



**చాగలమర్రి జూలై 21 నంది పత్రిక** ఈనెల 22 తేదీ బుధవారం నుంచి 29 వరకు జ్యోతి మండలం తో పాటు చాగలమర్రి మండల పరిధిలోని భైరవ గుండాల ఆలయాలలో కాశి నాయన నామస్మరణ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలియజేశారు. రోజువారి పూజ కార్యక్రమాలలో భాగంగా ఏక నామం, ఓం కాశి నాయన, శ్రీ కాశి నాయన, జయ జయ కాశి నాయన పూర్ణహుతి తదితర కార్యక్రమాలు వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 24 గంటలు భక్తులు నామస్మరణ చేస్తారన్నారు. పలు జిల్లాల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి ఆరాధన మహోత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. భజన బృందాలతో కాశినాయన నామం పలికి ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు. ప్రతిరోజు రాత్రి 8 గంటల నుంచి భజన బృందాలతో కాశి నాయన ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 28న గొప్ప మంగళ వాయిద్యాలతో వాత్సాయన ఉత్సవం జరుగుతుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. చివరి రోజున 29వ తేదీ పూర్ణహుతి అనంతరం హాజరైన భక్తులకు భజన బృందాలకు సన్మాన కార్యక్రమాలు తీర్థప్రసాదాలు ప్రసాదిస్తారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# హీరోను కలిసిన అభిమానులు



**కడప జిల్లా:-నంది పత్రిక జూలై 21:-** కడప జిల్లాలోని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నూతనంగా నటిస్తున్న సినిమా షూటింగ్ లో పాల్గొన్నారు. షూటింగ్ కి వచ్చిన హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నంద్యాల ప్రెసిడెంట్ ఎస్ఎం భాష, హబి భాష, హాజీ సలాం, జుబేర్, శివ అభిమానుల్ని తీసుకెళ్లి కల్పించారు. అభిమానులతో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడి ఫోటోలు దిగారు. ఈ అవకాశాన్ని కల్పించిన హీరో అసిస్టెంట్ శంకరన్నకు నంద్యాల అభిమానులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారత ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు

**న్యూఢిల్లీ, బ్యూరో చీఫ్ జూలై 22 నంది పత్రిక** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు , కేంద్ర భారీ పరిశ్రమలు & ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జలవనరుల శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, పలువురు పార్లమెంట్ సభ్యులతో కలిసి భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సి. పి. రాధాకృష్ణన్ ని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, కేంద్ర-రాష్ట్ర సమన్వయం, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశగా చేపట్టాల్సిన కార్యాచరణపై ఉపరాష్ట్రపతి కు వివరించారు.



# సుస్థిరాభివృద్ధి, అవగాహనయే ప్రధాన లక్ష్యం.





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 21 నంది పత్రిక**మానవ వనరుల సద్వినియోగం, సమతుల్య జనాభా పెరుగుదలే సమాజానికి శ్రేయస్కరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.పశ్చిమ గోదావరి జిల్లాలో "ప్రపంచ జనాభా దినోత్సవం" సందర్భంగా జూలై 11 నుండి 18 తేదీ వరకు ప్రత్యేక వారోత్సవాలు నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వైద్యులకు, విద్యార్థులకు అభినందిస్తూ మంగళవారం కలెక్టరేట్లోని వశిష్ట సమావేశం మందిరములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ తాగడానికి మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం" సందర్భంగా జూలై 11 నుండి 18 తేదీ వరకు ప్రత్యేక వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. వారోత్సవాల నిర్వహణలో జనాభా సమతుల్యత, భవిష్యత్తు సవాళ్లు, ఆరోగ్యకరమైన కుటుంబంపై అవగాహన కల్పించేందుకు కృషిచేసిన వైద్యులు, ఏఎన్ఎంలు విద్యార్థులను అభినందించారు. ఇందులో భాగంగా జిల్లాలో ఎక్కువగా వెసక్టమీ, ట్యూబెక్టమీ ఆపరేషన్స్ చేయించిన తణుకు, కాళ్ల వైద్యాధికారులను అభినందించడం జరిగినది. వివిధ పి.హెచ్.సి సిబ్బంది అయిన ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లకు తాత్కాలిక పద్ధతుల్లలయిన పి పి ఐ యు సి డి బాగా చేసిన వారిని అభినందించి పారితోషికం వారి అకౌంట్ జమ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా లాటరీ ద్వారా తీసిన జంటలకు( బెనిఫిషర్స్) లకు పారితోషికం ఇవ్వడం జరిగినది. పశ్చిమ గోదావరి జిల్లాలో జనాభా రేటుకు తక్కువ గా వున్నదని పేర్కొన్నారు. దేశ, రాష్ట్ర సగటు సంతానోత్పత్తి రేటు( టి ఎఫ్ ఆర్ 1.60) కంటే మన జిల్లాలో స్త్రీ సగటు సంతానోత్పత్తి రేటు( టి ఎఫ్ ఆర్ 1.4) చాలా తక్కువగా ఉందన్నారు. జిల్లాలో 0 నుండి 14 సంవత్సరాలలోపు పిల్లల సంఖ్య 23 శాతం నుండి 21.5 శాతం ఉందన్నారు. 2051 నాటికి ఇది కేవలం 10 నుండి 12 శాతానికి తగ్గిపోయే అవకాశం ఉందని అన్నారు. దీనివల్ల 2051 నాటికి జిల్లాలో యువత సంఖ్య గణనీయంగా తగ్గిపోయి, వృద్ధుల జనాభా పెరిగిపోతుందన్నారు. ఇది భవిష్యత్తులో దేశ, జిల్లా ప్రగతికి తీవ్ర అవరోధంగా మారుతుందన్నారు. జిల్లా పురోభివృద్ధిని, ఆర్థిక సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని ప్రతి కుటుంబం ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలను కలిగి ఉండటం శ్రేయస్కరమని అన్నారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల విజేతల వివరాలు

**జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల విజేతలు:** ప్రథమ బహుమతి: వి. దాస పూర్ణిమ (జడ్పీహెచ్ఎస్, రావలి, అత్తిలి మండలం)

**ద్వితీయ బహుమతి:** డి. పావని (జడ్పీహెచ్ఎస్, పాలకొడేరు మండలం)

**తృతీయ బహుమతి:** పి. రమాదేవి (జడ్పీహెచ్ఎస్, మలవానితిప్ప, కల్లా మండలం)

**జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల విజేతలు:**

**ప్రథమ బహుమతి:** టి. నాగ శివ నావ్య (ఏఆర్కేఆర్ మున్సిపల్ హైస్కూల్, భీమవరం మండలం)

**ద్వితీయ బహుమతి:** టి. మానస శ్రీవల్లి (జడ్పీహెచ్ఎస్, శృంగవృక్షం, పాలకొడేరు మండలం)

**తృతీయ బహుమతి:**

ఆర్. వెంకట సాయి కిరణ్ (జడ్పీహెచ్ఎస్, వై.వి. లంక, యలమంచిలి మండలం) ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా సుధా లక్ష్మి, జిల్లా స్టాటిస్టికల్ అధికారి ప్రసాద్, డిప్యూటీ డెమో రాజా అక్కులు, జిల్లా విద్యాశాఖ అధికారి, వివిధ పాఠశాలల టీచర్స్ ,ఇతర అధికారులు,విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఉరుముతున్న యుద్ధమేఘాలు !

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకోవడంతో ప్రపంచదేశాలు దిక్కుతోచని స్థితికి చేరాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కూడా మళ్లీ తీవ్రస్థాయికి చేరింది. నియంతల కారణంగా ప్రపంచానికి శాంతి లేకుండా పోతోంది. వాళ్లు,వాళ్లు కొట్టుకు చస్తున్నా ఫర్వాలేదు..ఇందులో మిగతా దేశాలు తల్లడిల్లి పోతున్నాయి. ముఖ్యంగా అమెరికా మళ్లీ ఇరాన్పై భీకరదాడులుకు దిగుతోంది. ట్రంప్ను అంతమొందిస్తాం అంటూ ఇరాన్లో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అలాగే ప్రపంచంలోని అమెరికన్లు జాగ్రత్తగా ఉండాలంటూ అమెరికా ప్రజలకు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చనుందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో చమురు సమస్యలు మళ్లీ మొదటికి అన్నట్లుగా పరస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్ను సర్వనాశనం చేసే వరకు వదలనని ట్రంప్ భీష్మించుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయిల్ వెనక్కి తగ్గగా అమెరికానే యుద్ధాన్ని ఎగదోస్తోంది. మరోవైపు అమెరికా భూతల దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా గట్టిగా బదులిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ మాట్లాడుతూ అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందం స్పష్టంగా ఉంది. అందులో ఎలాంటి సందిగ్ధత లేదు. ఒప్పందం చిన్నదే అయినా మొత్తం 14 క్లాజ్లు ఉన్నాయి. హర్మూజ్ జలసంధి భవిష్యత్ నిర్వహణ బాధ్యత ఇరాన్కే చెందుతుంది. ఈ అంశాన్ని ఒమన్తో పాటు ప్రాంతీయ దేశాలతో చర్చిస్తూ ముందుకు తీసుకెళ్తాం. ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నందున, వాటిని ఉల్లంఘించడానికి అమెరికాకు ఎలాంటి అవకాశం లేదని తెలిపారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్పై సైనిక చర్యలు విస్తరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే సైనిక సామర్థ్యం అమెరికాకు ఉన్నప్పటికీ.. దాన్ని ఎక్కువ రోజులు అధీనంలో ఉంచుకోవడం అంత సులభం కాదని భద్రతా నిపుణులు చెబుతున్నారు. ఒక వేళ ఆక్రమణకు దిగితే ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. బుషెహర్ ప్రావిన్స్ తీరానికి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖర్గ్ ద్వీపం ఇరాన్ చమురు ఎగుమతులకు ప్రధాన కేంద్రం. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం దాదాపు ఐదు నెలలు కావస్తోంది. అయినా అగ్గి చల్లారడం లేదు. ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ట్రంప్ మళ్లీమళ్లీ దాడులకు తెగిస్తున్నారు. తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండ బోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు.శాంతి ఒప్పందానికి చిల్లు పెట్టారని, ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి చర్చలు జరగడం లేదు. ఇకపై మంచివాడిగా ఉండను అని గతంలో ట్రంప్ చేసిన హెచ్చరికలు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్ని తమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచదేశాలు కూడా పెద్దగా స్పందించడం లేదు. ఏ దేశం కూడా ఈ సుదీర్ఘ యుద్దానికి అడ్డుపడడం లేదు. ఇరాన్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. అయితే ఇరాన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాడోపేడో తేల్చుకునేదాకా వదిలేది లేదని హెచ్చరికలు చేస్తోంది. అలాగే అమెరికా స్థావరాలపై భీకర దాడులు చేస్తోంది. ఈక్రమంలో ఈ యుద్ధం ఇప్పట్లో ముస్తుందని అనుకోవడానికి లేదు. ప్రపంచదేశాలు ఏకమైతే తప్ప యుద్ధ పరిస్థితులను అదుపు చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది.

## పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తం

అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ప్రస్తుతం కేవలం సైనిక పరంగానే కాకుండా ఆర్థిక రంగంలో కూడా తీవ్ర పోరాటం కొనసాగుతోందని, ప్రజల జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వానికి అత్యంత కీలక బాధ్యతగా మారిందని ఆయన పేర్కొన్నారు. దేశం యుద్ధ పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజల దైనందిన జీవితం దెబ్బతినకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెజెష్కియన్ అన్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ప్రజల జీవన ప్రమాణాలను కాపాడడం ప్రస్తుతం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇరాన్ వ్యాప్తంగా అమెరికా దాడులు చేస్తోందని, ఆ పరిణామాలను దేశ ప్రజలు అంగీకరించాలని కోరారు. టీవల కొద్ది రోజులుగా అమెరికా-ఇరాన్ మధ్య వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. హోర్మూజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంతో ప్రపంచ చమురు సరఫరాపై కూడా ప్రభావం పడుతోంది. అయితే యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ, ఉద్రిక్తతలను తగ్గించేందుకు పలు దేశాలు దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. కానీ, ఇరు దేశాలు తమ తమ వైఖరిని మార్చుకోకపోవడంతో పరిస్థితి ఇంకా అనిశ్చితంగానే ఉంది.

## పశ్చిమాసియా యుద్ధంతో అమెరికా అడ్వైజరీ జారీ

పశ్చిమాసియాలో రోజురోజుకూ ఉద్రిక్త పరిస్థితులు తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ పౌరులకు 'వరల్డ్వైడ్ కాషన్' పేరుతో భద్రతా హెచ్చరిక జారీ చేసింది. అమెరికన్లు విదేశాల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించింది.పశ్చిమాసియలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా ప్రయోజనాలు, పౌరులను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసినట్లు స్టేట్ డిపార్ట్మెంట్ తెలిపింది. ముఖ్యంగా అమెరికా రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలను కచ్చితంగా పాటించాలని పౌరులకు సూచించింది. వసరం లేని ప్రయాణాలను నివారించాలని, జనసమ్మర్థ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక వార్తలు, భద్రతా హెచ్చరికలను నిరంతరం గమనించాలని, సమీపంలోని అమెరికా రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ సూచనలను అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించింది. గత కొద్ది రోజులుగా ఇరాన్పై అమెరికా వరుస దాడులు చేస్తోంది (ఎసజీని జా ఇఃనీన్గొ÷తిఇఃబి). ఇరాన్లోని పలు కేంద్రాలపై వైమానిక దాడులు చేస్తోంది. అందుకు ప్రతిగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో పలు దేశాల్లో ఉన్న అమెరికా పౌరులు అప్రమత్తంగా ఉండాలని స్టేట్ డిపార్ట్మెంట్ హెచ్చరిక జారీ చేసింది.

## పాక్తో సింధూనదీ జలాల ఒప్పందం

సింధూ జలాల ఒప్పందం ప్రస్తుత రూపంలోనే మళ్లీ అమల్లోకి వచ్చే అవకాశమే లేదని తెలుస్తోంది. ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించాల్సి వస్తే.. మార్పులు తప్పనిసరి అని భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రదర్శిస్తోంది. అది కూడా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడితేనే సాధ్యమవు తుందని చెబుతోంది. ఈ మేరకు ప్రభుత్వవర్గాలను ఉటంకిస్తూ ఓ జాతీయ మీడియా కథనం పేర్కొంది. గతేడాది పహల్గాం దాడి తర్వాత భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్తో పాక్కు గట్టి బుద్ధి చెప్పింది. ఇరు దేశాల మధ్య ఆరు దశాబ్దాలకుపైగా ఉన్న సింధూజలాల ఒప్పందాన్ని నిలిపివేసింది . అయితే.. ప్రస్తుతానికి ఆ ఒప్పందం నుంచి వైదొలగాలని ప్రభుత్వం ఆలోచించడం లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. ఏ అంతర్జాతీయ ఒప్పందమైనా దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు తేలితే.. ఒక సార్వభౌమ దేశంగా దానిని రద్దు చేసే హక్కు భారత్కు ఉందని పేర్కొన్నాయి. సింధూ జలాల విషయంలో భారత నిర్ణయం పాకిస్థాన్ (ఖజీతిబబిజీని) చర్యలపైనే ఆధారపడి ఉంటుందన్నాయి. ఆ ఒప్పందం నిలిపివేసినప్పటి నుంచి ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్.. సింధూ జలాల్లో తమ వాటా తీసుకుంటే తీవ్రపరిణామాలు తప్పవని ప్రేలాపనలు చేస్తోంది. ఒప్పందం నిలిపివేత వల్ల ఆ దేశంలో నీటికొరత ఏర్పడుతోందని చేస్తోన్న ప్రకటనలను భారత్ ఖండిస్తోంది. నీటిని నిల్వ చేసే సామర్థ్యాలు లేకనే భారతదేశాన్ని నిందిస్తూ.. పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. భారత్ పదేపదే ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ.. ఉగ్రవాదాన్ని అరికట్టడానికి దాయాది అర్థవంతమైన చర్యలు తీసుకున్న దాఖలాలు ఏవీ లేవన్నాయి. అదీగాక ఐక్యరాజ్యసమితి నిషేధిత జాబితాలో ఉన్న వ్యక్తులు పాక్లో బహిరంగ కార్యక్రమాల్లో కనిపిస్తున్నారని ఎండగట్టాయి. పశ్చిమ నదులైన జీలం, చినాబ్లపై జమ్మూకశ్మీర్లో నిర్మితమవుతున్న జల విద్యుత్ కేంద్రాలపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆ ప్రాజెక్టులను ఆలస్యం చేసేందుకు ఒప్పందంలోని వివాదాల పరిష్కారాలకు సంబంధించిన నిబంధనలను పాక్ దుర్వినియోగం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి.

# భూముల రీసర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అర్హులైన రైతులందరికీ

# సెప్టెంబర్ అక్టోబర్ నెలలో పాస్బుక్కులు పంపిణీ చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం 21 జులై నంది పత్రిక** రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కి రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో క్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని రెవిన్యూ, రీ సర్వే, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ, 22ఎ ప్రక్రియ పై జిల్లా లోని రెవిన్యూ డివిజనల్ అధికారు లు, తహసీల్దార్ లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడు తూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అర్హులైన రైతులందరికీ సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ పూర్తి చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. భూ సర్వే ప్రక్రియ విషయమై మండలా ల వారీగా సమీక్షించారు. రెవిన్యూ, సర్వే శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, రికార్డుల తనిఖీ, భూ సర్వే ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరితగతి న పూర్తి చేయాల న్నారు. రీసర్వే పూర్తయిన గ్రామానికి చెందిన రైతులకు పారదర్శకంగా, నిబద్ధతతో జాప్యం లేకుండా సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఈకేవైసీ ప్రక్రియ ఇంకా ఏమైనా పెండింగ్లో ఉంటే త్వరగా పూర్తి చేయాలని అన్నారు. భూముల రీసర్వేకు సంబంధించి రైతులకు ఏవైనా అభ్యంతరాలు లేదా సరిహద్దు వివాదాలు ఉంటే వాటిని వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతుకు తమ భూమికి సంబంధించి న స్పష్టమైన కొలతలు, హక్కులు కల్పించడమే ఈ ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. జిల్లో 22ఎ లో పెండింగ్ లో వున్న భూములకు సంబంధించి కేసులను రెవెన్యూ అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. డేటా సరిపోల్చని కేసులని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఖాతా నెంబర్లతో సరిగ్గా అను సంధానం కానీ డేటాను సరిదిద్దాలని అన్నారు. డిజిటల్ డేటా ఐడెంటిఫికేషన్ నెంబర్లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అధికారులు అంకితభావంతో పనిచేసి నిర్దేశిత సమయానికి రీసర్వే, పాసు పుస్తకాల తయారీ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు.రైతులందరూ సర్వే సిబ్బందికి సహకరించి, తమ భూముల వివరాల ను సరిచూసు కోవాలని తెలియ జేసారు. జిల్లాలో సర్ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న గైర్హాజరు, వేరే ప్రాంతానికి మారిన వారు, మరణించిన వారు, ఓటర్ల నమోదు జాబితా లను క్షేత్రస్థాయిలో బూతు స్థాయి అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేయాలన్నారు. జెన్యూన్ ఎనోమిలి కేసులను పరిష్క రించా లన్నారు. బుక్ ఏ కాల్ విత్ బిఎల్ఓ కేసులను సత్వరమే పరిష్క రించాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని, లోపాలు లేని ఓటర్ల జాబితా తయారీకి కృషి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, రీ సర్వే ఏడి కె. జాషువా, జిల్లాలోని ఆర్ డి ఒ లు, యం ఆర్ ఒ లు పాల్గొన్నారు.



# ప్రపంచంలో విద్యకు మించిన సంపద లేదు

**2026విద్యా సం" లో 10, ఇంటర్మీడియట్ ఫలితాల్లో**

**ఉత్తమ ప్రతిభ పరులకు ప్రోత్సాహకాలు**

**అందించిన ఎమ్మెల్యే శిరీషాదేవి**

**కలెక్టర్ దినేష్ కుమార్**

**67 మంది విద్యార్థులకు రూ;20,000/- లు చొప్పున**

**చెక్కు, ప్రశంసా పత్రం, మెడల్స్ అందించిన**

**ఎమ్మెల్యే శిరీషాదేవి**

**షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ -2026 విద్యార్థులతో కలిసి**

**భోజనాలు చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్, సంయుక్త కలెక్టర్ లు**



**విజయవాడ బ్యూరో చీఫ్ జూలై 21 నంది పత్రిక** అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్యే అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంప చోడవరం సమీకృత గిరిజనా భివృద్ధి సంస్థ సమావేశపు మందిరంలో మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ దినేష్ కుమార్ సౌజన్యం లో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ విద్య కు మించిన సంపద మరొకటి లేదన్నారు. విద్య నేర్చుకుని పాడైపోయిన వారు లేరన్నారు.షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ – 2026 2026 విద్యా సం "లో 10 వ తరగతి ఫలితాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి, మంచి మార్కులు సాధించిన జిల్లా వ్యాప్తంగా 52 మంది విద్యార్థులకు, 15 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆమె, కలెక్టర్ దినేష్ కుమార్ చేతులు మీదుగా ఒక్కో విద్యార్థికి రూ:20,000/- లు చెక్కులు అందించారు. అలాగే ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. విద్యార్థులు నగదును ఉన్నత చదువులకు ఉపయోగించుకోవాలని కోరారు. మంచి తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించి మరిన్ని విజయాలు సాధించేలా ప్రోత్సాహకాలు అందించాలన్నారు. ప్రభుత్వం గతంలో లేనంతగా ప్రభుత్వ విద్య వ్యవస్థ లో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహకాలు మరింత ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయ న్నారు. అనంతరం ఆమె, కలెక్టర్, సంయుక్త కలెక్టర్ తదితర జిల్లా అధికారులు విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.నవ జంట కానుక పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీషాదేవి & కలెక్టర్ దినేష్ కుమార్

ప్రభుత్వం చేపట్టే నవజంట కానుక పథకాన్ని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, కలెక్టర్ దినేష్ కుమార్ లు ప్రారంభించారు. ఐటిడిఎ సమావేశపు మందిరంలో మంగళవారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేశారు. అలాగే ఆయా వివరాల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 18004254225 ను అధికారికంగా ప్రారంభించారు. దీనిని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ విద్యా విభాగం ఉప సంచాలకులు రుక్మంగదయ్య, బంధం శ్రీదేవి, పండా వెంకటలక్ష్మి , విద్యాశాఖ ప్రతినిధి ఈశ్వర రావు, పలువురు జిల్లా ఆ స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్ , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com